RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :324 శనివారం , మార్చి 21, 2026, పేజీలు -20 వెల :5/-

## మాది పీపుల్స్ సెంట్రిక్ బడ్జెట్
## ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క

### బడ్జెట్ అసెంబ్లీ ప్రవేశ పెట్టిన అనంతరం ఆయన మీడియాతో చిట్ చాట్

ఇందిరమ్మ కుటుంబబీమా కింద ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా!
ఉద్యోగులు అందరికీ కోటి రూపాయల బీమా కల్పించాం!
అధునాతన వసతులతో 105 ఇంటి గ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నాం!
అంబేడ్కర్ అడుగు జాడ ల్లోనే పాలన సాగిస్తున్నాం
వాస్తవిక బడ్జెట్ కాబట్టే ఇక్కడితో ఆగాం బీఆర్ఎస్‌లా అంకెలగా రడి కాదు.



తెలంగాణ పత్రిక ప్రతినిధి : మాది పీపుల్స్ సెంట్రిక్ బడ్జెట్ అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ బీమా కింద ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందించనున్నట్లు వెల్లడించారు. మాది పీపుల్స్ సెంట్రిక్ బడ్జెట్ అని తెలంగాణ ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 2026-27 బడ్జెట్ ను అసెంబ్లీ ప్రవేశ పెట్టిన అనంతరం ఆయన మీడియాతో చిట్ చాట్ లో మాట్లాడుతూ ప్రజలే కేంద్రంగా బడ్జెట్ ప్రవేశపెట్టాం అని, రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ఎలాంటి వివక్ష లేకుండా బీమా - మిగతా2లో

# ఫోన్ ట్యాపింగ్ పై చట్టప్రకారమే ముందుకు

●హరీస్ రావుకు ట్యాపింగ్‌లో ఊరట అబద్దం ●పదో తరగతి పరక్షలు లేకుండా 12 తరగతులు ●తెలంగాణ విద్యారంగంలో కీలక మార్పులకు కసరత్తులు ●కమిటీ అధ్యయనం తరవాత విస్తృతస్థాయిలో ప్రజాభిప్రాయం ●మేం వచ్చాక రూ.3.47 లక్షల కోట్లు అప్పులు చేశాం ●రూ.3.30 లక్షల కోట్లు గత ప్రభుత్వం అప్పులకు చెల్లించాం



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఫోన్ ట్యాపింగ్ విషయంలో చట్టప్రకారమే ముందుకు వెళ్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసులో కీలక నిందితుడు ప్రభాకర్‌రావు అందుబాటులో లేకపోవడంతో దర్యాప్తు 20 నెలలు ఆలస్యమైందన్నారు. ఇందులో అరెస్టులు తప్పవని కూడా అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ దొరికినా.. భాజపా నేతలు మాట్లాడటం లేదని, బీఆర్ఎస్, భాజపా కలిసి ఉన్నారనేందుకు ఇదే నిదర్శనమని చెప్పారు. ఇకపోతే పదో తరగతి పరీక్షల - మిగతా2లో

## ముగిసిన రంజాన్ ఉపవాసాలు

### నేడు పవిత్ర రంజాన్ పండగ



తెలంగాణ పత్రిక ప్రతినిధి : పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. చివరి శుక్రవారం దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. గురువారం నెలవంక దర్శనం లేకపోవడంతో శుక్రవారం నెలవంక ఆధారంగా శనివారం రంజాన్ పండగను నిర్ణయించారు. దీంతో నెల రోజుల ఉపవాస దీక్షలను విరమించి పండగను జరుపకోబోతున్నారు. ఇస్లామిక్ క్యాలెండర్ లో 9వ నెల అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండి ప్రార్థనలు ఆచరించారు.

- మిగతా2లో

## అంతర్జాతీయ ప్రమాణాలతో విపత్తుల శిక్షణా కేంద్రం

### డిజాస్టర్ మేనేజిమెంట్ పై మంత్రి పొంగులేటి సమీక్ష



తెలంగాణ పత్రిక ప్రతినిధి : అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శిక్షణా కేంద్రాన్నిఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం సంబంధిత విభాగాల నుంచి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసుకొని కార్యాచరణ రూపొందించాలని సూచించారు. దీని పై గౌరవ - మిగతా2లో

## భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్



తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, వాకాటి శ్రీహరి అన్నారు. - మిగతా2లో



## ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు - మిగతా2లో

## చెవిలో పూలు పెట్టిన భట్టి బడ్జెట్

తెలంగాణ పత్రిక ప్రతినిధి : బడ్జెట్ మొత్తం మోసమని, అన్ని వర్గాల ప్రజల చెవిలో కాంగ్రెస్ ప్రభుత్వం పువ్వులు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి విమర్శించారు. బడ్జెట్ మొత్తంలో ఎక్కడ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు - మిగతా2లో



## మధ్యప్రాచ్యంలో తగ్గని ఉద్రిక్తతలు

### గల్ఫ్ దేశాలకు ఇరాన్ గట్టి హెచ్చరికలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : మధ్య ప్రాచ్యంలో యుద్ధ ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరిన తరుణంలో, ఇరాన్ తన పొరుగు దేశాలకు కీలక విజ్ఞప్తి చేస్తూనే పరోక్ష హెచ్చరికలు జారీ చేసింది. తమ పై దాడులు చేయడానికి అమెరికాకు, ఇజ్రాయెల్ కు తమ భూభాగాలను లేదా సైనిక స్థావరాలను - మిగతా2లో



## బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం

### భట్టి కేటాయింపుల పై హరీష్ రావు పెదవివిరుపు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణ బడ్జెట్ పై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు పెదవివిరిచారు. ఇదొక ఝూటా బ్జడెట్ అని, బోగస్ బడ్జెట్ అని ఆయన మండి పడ్డారు. ఈ బడ్జెట్‌తో ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను, ఆర్టీసీ కార్మికుల సమస్యలను, నిరుద్యోగల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చిన పించన్ పెంపు హామీలను కూడా సర్కారు - మిగతా2లో



## ఎరువుల ఉత్పత్తికి ఇంధన పోటు

### ఎరువుల సరఫరాను నిలివిపేయనున్న చైనా
### భారత్ తదితర దేశాలకు రవాణ ఆపే చర్యలు
### పలుదేశాల వ్యవసాయ రంగం పై తీవ్ర ప్రభావం



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ముడి చమురు సరఫరాలో అవాంతరాలతో ఇక్కట్ల పాలవు తున్న ప్రపంచదేశాల కు కొత్త సమస్య వచ్చి పడేటట్టు ఉందన్న భయాలు నెలకొన్నాయి. ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇప్పటికే చమురు సరఫరా సమస్యలు ఎదుర్కొంటున్నాయి. మరో వైపు ప్రపంచంలోని అతిపెద్ద ఎరువుల ఎగుమతి దారుల్లో ఒకటిగా ఉన్న చైనా యుద్ధ ప్రభావం వల్ల. జెట్ ఇంధనం, డీజిల్, ఎరువుల ఎగుమతుల - మిగతా2లో

## బిసిలను మోసం చేసిన బడ్జెట్

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ప్రభుత్వం బీసీల గొంతు కోసిందని వారిని మోసం చేసిందని, ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేయ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల - మిగతా2లో

## బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు ప్రగల్భాలు

### బడ్జెట్ పై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప బడ్జెట్‌లో ఒరిగిందేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదాయాన్ని పండబెట్టి.. అప్పుల కోసం అర్రులు చాచే బ్జడెట్ ఇది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బండి సంజయ్ కుమార్ స్పందిస్తూ తీవ్రంగా విమర్శించారు. 'మోసం.. - మిగతా2లో

# ముగిసిన రంజాన్ ఉపవాసాలు

-మొదటిపేజీ తరువాయి

ఖురాన్ పఠించారు. ముఖ్యంగా ఈ మాసంలో దానధర్మాలు విరివిగా చేస్తారు. పవిత్ర ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ఆత్మ పరిశీలనకు, స్వీయ క్రమశిక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తారు. ఇలా నెల రోజుల ఉపవాసాల అనంతరం నెలవంక కనిపించిన తర్వాత ఈద్ అల్ ఫితర్ అంటే రంజాన్ పండుగ జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే అతిముఖ్యమైన పండుగల్లో రంజాన్ అత్యంత ప్రధానమైనది. ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో రంజాన్ పండుగ ను ఆచరించారు. ముస్లిం ఆచరించే చంద్రమాన క్యాలెండర్‌లో రంజాన్ లేదా రమాదన్ అనేది తొమ్మిదో నెల ఈ రంజాన్ పండుగ ఆధ్యాత్మిక చింతన, దానధర్మాలు, క్రమశిక్షణ వంటి వాటికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని ముస్లిం పండితులు చెబుతారు. సాధారణంగా సౌదీ అరేబియాలో నెలవంక కనపించిన తర్వాతి రోజు భారత్‌లో రంజాన్ మాసంప్రారంభం కావడం అనేది ఆనవాయితీగా వస్తోంది. ఇక రంజాన్ పండుగ మార్చి 20 తేదీన నెలవంక దర్శనం ఆధారంగా జరుపుకుంటున్నారు.

## ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరం

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో 70 శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలే,అందుకే రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేశాం అన్నారు. రవీంద్రభారతిలో ఉగాది వేడుకలలో భాగంగా శ్రీ పరాభవ నామ ఉగాది పంచాంగాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 18 వేల కోట్లు రైతు భరోసా కోసం ఖర్చు చేశాం.ఈ నెల 22 న మరోసారి రైతుభరోసా నిధులను విడుదల చేయబోతున్నాం. రైతు సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పట్టుపడుతోంది. ధరణి భూతాన్ని తరిమేసి భూ భారతితో భూసమస్యలను పరిష్కరిస్తున్నాం. దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రభుత్వం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుంది.ప్రకృతి వైపరీత్యాలు రాకుండా ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నా అన్నారు. రవీంద్రభారతిలో శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలు జరిగాయి. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.. ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు హాజరయ్యారు.

## చెవిలో పూలు పెట్టిన భట్టి బడ్జెట్

-మొదటిపేజీ తరువాయి

ఆరు గ్యారంటీల ఊసే తీయలేదని మండిపడ్డారు. కేవలం కుంభకోణాల కోసమే కాంగ్రెస్ సర్కారోళ్లు ఈ బడ్జెట్ పెట్టుకున్నరని ఆరోపించారు. ఈ మేరకు గంగుల కమలాకర్, వివేకానందలో కలసి చెవిలో పూలతో ఆయన మాట్లాడారు. నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై బ్జడెట్‌లో ఎలాంటి అంశం లేదని విమర్శించారు. రైతు భరోసాను ఇచ్చిన మాట ప్రకారం ఈ సారైనా ఎకరానికి రూ.15 వేలకు పెంచుతారని ఆశించామని, కానీ ఊసే తీయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆఖరికి ఆ రూ.12 వేల చొప్పున కూడా ఎప్పుడు ఇస్తారో చెప్పలేదని ధ్వజమెత్తారు. రైతులకు ఏడాదికి రూ.12 వేల అంశం కూడా ఉత్తమాటగానే మిగిలిపోయిందని విమర్శించారు. ఇక మహిళకు నెలకు రూ.2500 ఇస్తామని ఎన్నికల సందర్భంగా రేవంత్‌రెడ్డితోసహా కాంగ్రెస్ నేతలు జోరుగా ప్రచారం చేశారని, కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఆ హామీని నెరవేర్చలేదని జగదీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇది ఆడబిడ్డలను దగా చేయడమేనని మండిపడ్డారు. వృద్ధాప్య పింఛన్‌లు, వికలాంగ పింఛన్‌ల విషయంలో కూడా ప్రభుత్వం మాటతప్పిందని విమర్శించారు. వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులు రూ.6 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆగ్రహించారు.

## మధ్యప్రాచ్యంలో తగ్గని ఉద్రిక్తతలు

-మొదటిపేజీ తరువాయి

ఉపయోగించుకోనివ్వవద్దని పశ్చిమాసియా దేశాలను ఇరాన్ కోరింది. ప్రస్తుత సంక్షోభానికి ప్రాంతీయ దేశాల్లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలే ముఖ్య కారణమని ఇరాన్ విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ స్థావరాల నుంచే తమపై దాడులు జరుగుతున్నాయని ఇరాన్ ఆరోపిస్తోంది. ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్టాల ప్రకారం.. ఏ దేశం కూడా తన భూభాగాన్ని వేరొక దేశంపై దాడి చేయడానికి మూడవ పక్షానికి ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఇవ్వకూడదని ఇరాన్ గుర్తు చేసింది. అమెరికా దాడులకు సహకరించే లేదా సౌకర్యాలు కల్పించే దేశాలను కూడా దురాక్రమణలో భాగస్వాములుగానే పరిగణిస్తామని, అటువంటి స్థావరాలు తమకు 'లక్ష్యాలు' అవుతాయని ఇరాన్ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయ్ హెచ్చరించారు. తమ సార్వభౌమాధికారంపై దాడులు జరిగితే, అంతర్జాతీయ చట్టాల ప్రకారం తమను తాము రక్షించుకునే హక్కు తమకు ఉందని ఇరాన్ స్పష్టం చేసింది. సౌదీ అరేబియా వంటి దేశాలు చేస్తున్న వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని, ఈ ప్రాంతంలో అస్థిరతకు అమెరికా, జియోనిస్ట్ (ఇజ్రాయెల్) శక్తులే కారణమని ఇరాన్ విమర్శించింది.

## బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు...ప్రగల్భాలు

-మొదటిపేజీ తరువాయి

మోసం.. దగా.. ప్రజా వంచన బ్జడెట్ ఇది' అంటూ వ్యాఖ్యలు చేశారు.మరో రూ.లక్ష కోట్ల అదనపు అప్పు భారం ప్రజలపై మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గు చేటని అన్నారు. రాష్టాన్ని భ్రష్టుపట్టించడంలో కాంగ్రెస్ హ్యాట్రిక్ కొట్టిందని అన్నారు. కేంద్రంపై ఆధారపడటం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకేమీ చేయలేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. రైతు భరోసా నిధులు రెండు విడతలు ఎగ్గొట్టినట్లేనా అని కేంద్రమంత్రి ప్రశ్నించారు. కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నోట్లో మళ్లీ మట్టి కొట్టారని ఆరోపించారు. 'మహిళలను మళ్లీ వంచించారు... తులం బంగారం తుస్.. రూ.2,500లు నిల్' అని అన్నారు. అవ్వాతాతల నోట్లో మట్టి కొట్టారని.. రూ.4 వేల పెన్షన్ పెంపు గురించి ఊసే లేదని విమర్శించారు. నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని.. బ్జడెట్‌లో నిరుద్యోగ భృతి అంశమే లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు అంటూ ప్రకటించినా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. ఆరు గ్యారంటీలకు పాడె కట్టే బ్జడెట్ ఇదని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీకి కేటాయింపుల కంటే గత బకాయిలే ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. విద్యకు 16 శాతం నిధులు కేటాయించాలని విద్యాశాఖ కమిషన్ ప్రతిపాదించినా 8 శాతానికే పరిమితం చేశారని బండి సంజయ్ విమర్శించారు. దేవాదాయ శాఖకు గత బ్జడెట్‌లో రూ.190 కోట్లు కేటాయించినా ఈసారి ప్రస్తావనే లేదని అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు కంటి తుడుపు కేటాయింపులు మాత్రమే ఇచ్చారని తెలిపారు. 56 శాతం బీసీ జనాభాకు కేవలం 4 శాతం మాత్రమే కేటాయింపులు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కూడా బ్జడెట్‌లో అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు.

# ఫోన్ ట్యాపింగ్ పై చట్టప్రకారమే ముందుకు

-మొదటిపేజీ తరువాయి

ఇక పై పదో తరగతి పరీక్షలు లేనట్లే'నని చెప్పారు. ప్రస్తుతం.. దేశమంతా ప్లస్ 2 విధానం అమల్లో ఉందని ప్రస్తావించారు. తమది వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఫార్ములా ఈ-కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో చట్టప్రకారమే ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము తొందరపడితే టెక్నికల్ రీజన్స్‌తో కోర్టు తిరస్కరించే ప్రమాదముందని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో న్యాయస్థానంలో ఊరట లభించలేదన్నారు. చక్రధర్ గౌడ్.. హరీశ్‌రావుపై పెట్టిన ఫోన్ ట్యాపింగ్, వేధింపుల కేసులో ఆయనకు రిలీఫ్ లభించిందని ప్రస్తావించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనను విచారణకు రమ్మని నోటీసులిస్తే హాజరవుతానని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో విచారణ పూర్తి కాకుండా చర్యలు తీసుకోలేమని అన్నారు. కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారని ఆరోపించారు. అల్లుడు, కుమారుడు కలిసి కేసీఆర్‌ను గృహనిర్బంధం చేశారు. అందుకే ఆయన అసెంబ్లీకి రావడంలేదన్నారు. తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలన్నారు. ఏ గ్యారంటీ ఎప్పుడు అమలు చేయాలో తమ దగ్గర ప్రణాళిక ఉందని సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. బిఆర్ఎస్ నేతలు చెబితే చేయాలని లేదన్నారు. అందుకే వారు అక్కడ ఉన్నారు..మేము ఇక్కడ ఉన్నామని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన చేశారని ఎద్దేవా చేశారు. ఆ తప్పులు తాము చేయలేమన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.3.47లక్షల కోట్ల అప్పులు చేశామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులను తీర్చేందుకే తామీ అప్పులు చేయాల్సి వచ్చిందని ప్రస్తావించారు. ఈ 26 నెలల్లో రూ.3.3 లక్షల కోట్లు కేసీఆర్ హయాంలో చేసిన అప్పుల్నే తమ ప్రభుత్వం తీర్చిందని చెప్పుకొచ్చారు. మేం వచ్చాక రూ.3.47 లక్షల కోట్లు అప్పులు చేశాం. రూ.3.30 లక్షల కోట్లు గత ప్రభుత్వం చేసిన అప్పులకు చెల్లించాం. మేం తెచ్చిన అప్పుల్లో కేవలం రూ.17వేల కోట్లు మాత్రమే వాడుకున్నాం. జాతీయ జీడీపీ కంటే తెలంగాణ జీఎస్‌డీపీ మెరుగ్గా ఉంది. జీఎస్టీ వసూళ్లు గడిచిన 2 నెలల్లో రూ.4 వేల కోట్లు దాటాయి' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్క ఎకరాకు నీరు ఇవ్వకపోయినా రూ.44 వేల కోట్ల కాళేశ్వరంపై అప్పు తీర్చామన్నారు. హిల్ట టీడీఆర్ భూ బదలాయింపుల పై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఏ విచారణ కోరినా చేపట్టేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇండస్ట్రీకు చెందిన మొత్తం భూములు అమ్మినా లక్ష కోట్ల రూపాయలు రావని ముఖ్యమంత్రి తెలిపారు. హిల్టలో ఐదు లక్షల కోట్ల రూపాయల అవినీతి ఎలా జరిగిందని ప్రశ్నించారు. మంత్రి అజారుద్దీన్, కోదండరాం ఎమ్మెల్సీ కోసం సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ గవర్నర్‌ను సంప్రదిస్తామని తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలను తొలగించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. ఇప్పుడున్న జిల్లాలు మండలాల్లో ప్రస్తుతం ఎలాంటి మార్పులూ ఉండవని ఆయన స్పష్టం చేశారు. విద్యాశాఖ కమిషన్ ఇచ్చిన రిపోర్టును కేకే కమిటీకి రిఫర్ చేశామని పేర్కొన్నారు. భూముల అమ్మకానికి కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని సీఎం స్పష్టం చేశారు. భూములు అమ్మితే వచ్చిన డబ్బులను సొంతానికి వాడుకోవడానికి తాము వ్యతిరేకమన్నారు. మూసీ విషయంలో ఆగేది లేదన్నారు. నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలో ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకుంటామని తెలిపారు. ఢిల్లీకి ఎన్నిసార్లు వెళ్లానో లెక్కపెట్టిన వాళ్లు తాను ఎన్ని నిధులు తెచ్చానో కూడా లెక్కపెట్టాలని హితవు పలికారు. గాంధీ మనుమడు కూడా ఒక పౌరుడేనని.. ప్రస్తుతం ఆయనా బీఆర్ఎస్ ట్రాప్‌లో పడ్డారని అన్నారు. గాంధీ విగ్రహం పెట్టొద్దని అనడం సరికాదని, గాంధీ దేశానికి ఆదర్శపురుషుడని అన్నారు. డ్రగ్స్ అంశంలో ఇంత జరుగుతుంటే.. బీజేపీ నేతలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలను తిడితే బీజేపీ ఎందుకు మాట్లాడుతోందని నిలదీశారు. ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకే ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారని అన్నారు. తనను సీఎంగా అంగీకరిస్తున్న మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

# మాది పీపుల్స్ సెంట్రిక్ బడ్జెట్ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగులు అందరికీ కోటి రూపాయల బీమా కల్పించాం అని గుర్తు చేశారు. వాస్తవిక బడ్జెట్ కాబట్టే ఇక్కడితో ఆగాం అని, బీఆర్ఎస్ లాగా అంకెల గారడి చేసి ఉంటే 3లక్షల 30వేల నుంచి 80 వేల కోట్ల వరకు బడ్జెట్ వెళ్లేది అని వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.

**అంబేడ్కర్ అడుగుజాడల్లోనే పాలన సాగిస్తున్నాం!**

అంబేడ్కర్ అడుగుజాడల్లో నే పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. పేద, ధనిక, మధ్యతరగతి అని తేడా లేకుండా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్నారు. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఈ బీమా అందించనున్నామని, రాష్ట్రఆవిర్భావ దినోత్సవం 2026 జూన్ 2 నుంచి దీన్ని అమలు చేయనున్నట్టు భట్టివిక్రమార్క అసెంబ్లీలో వెల్లడించారు. అంతకుముందు బడ్జెట్ ప్రసంగంలో రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ వ్యవస్థకు అవసరమైన బొగ్గు సరఫరాలో సింగరేణిది కీలక పాత్ర అని భట్టి తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా టీజీజెన్కో ద్వారా 11,460 మెగావాట్ల పంప్ స్టోరేజీ, ఇతర ప్రాజెక్టులకు రూ.95,150 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం అని, రెడ్ కో ద్వారా రూ. 1,23,350 కోట్ల పెట్టుబడు లతో 12 ఒప్పందాలు కుదుర్చుకుని రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం అని తెలిపారు. ఇవి కేవలం పెట్టుబడులు మాత్రమే కాదు భవిష్యత్ తెలంగాణ శక్తి నిర్మాణానికి పునాదులు అన్నారు.

**అధునాతన వసతులతో 105 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నాం**

అధునాతన వసతులతో 105 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నాం అని, ఇప్పటికే 79 స్కూల్స్ మంజూరు చేశాం, 40 చోట్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి 33 జిల్లాల్లో 1,362 ప్రీ ప్రైమరీ విభాగాలను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం అని, రాబోయే విద్యా సంవత్సరంలో 2 వేల నుంచి 2,500 పాఠశాలలకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రూ. 1000 కోట్లు కేటాయించారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ చదివే విద్యార్థుల వరకు నాణ్యమైన పోషకాలతో బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రవేశపెడుతున్నాం అని ప్రకటించారు. వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో పాటు ఉపాధి పొందే ఆయా దేశాల భాషలో శిక్షణ ఇప్పిస్తాం అని, అలాగే వీసాలు పొందేందుకు మార్గదర్శకం చేయడంతో పాటు విదేశీ ప్రయాణానికి కావాల్సిన రక్షణ కల్పించనున్నట్లుగా తెలిపారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో విపత్తుల శిక్షణా కేంద్రం

-మొదటిపేజీ తరువాయి

దీని పై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలకు విపత్తు నిర్వహణపై ఒకే విధమైన శిక్షణను అందించడం, శాస్త్రీయ పద్ధతుల ద్వారా ప్రాణ నష్టాన్ని, ఆర్థిక నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించడం, క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా జిల్లాల్లో విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం.విపత్తుల నివారణకు సంబంధించి ఇది ఒక అత్యున్నత పరిశోధన మరియు పాలసీ సపోర్ట్ కేంద్రంగా పనిచేస్తుందని అన్నారు. శుక్రవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ఫైర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో మంత్రి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ విపత్తులు సంభవించినప్పుడు కేవలం సహాయక చర్యలకే పరిమితం కాకుండా, ముందస్తు సన్నద్ధతతో నష్టాన్ని తగ్గించే లక్ష్యంతో 'స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్' ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. విపత్తుల నిర్వహణలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వరదలు, అగ్ని ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి కచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్ టైమ్ మానిటరింగ్, సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్‌లు, హైస్పీడ్ బోట్లు వంటివాటిని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దానకిశోర్ , అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి, స్పెషల్ పోలీస్ బెటాలియన్ అడిషనల్ డిజీ సంజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

భద్రాద్రిని ఒక అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందని వెల్లడించారు. భద్రాచలం ఆలయ రూపురేఖలను మార్చేలా రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై శుక్రవారం నాడు సచివాలయంలోని మంత్రి కొండా సురేఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రెండు వందల సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని ఆగమ శాస్త్రం ప్రకారం భక్తుల మనోభావాలకు అనుగుణంగా మూడు దశల్లో ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిపైముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన తర్వాత మాస్టర్ ప్లాన్‌కు తుదిరూపునివ్వాలని సమావేశంలో నిర్ణయించారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యేనాటికి భద్రాచలంలో పుష్కర ఘాట్‌తో పాటు మొదటి దశ ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలాన్ని తెలంగాణలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక హబ్‌గా మారుస్తామన్నారు. భద్రాచలం సమీపంలోని రామవరంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గోదావరి పుష్కరాలలో భాగంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన కొరివి వీరభద్రస్వామి దేవాలయం, మల్లూరు లోని నరసింహాస్వామి దేవాలయాలను కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయిక్,ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం

-మొదటిపేజీ తరువాయి

మహిళలకు నెలకు రూ.2,500 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇందులో సకలజనుల దక్కింది గుండు సున్నా తప్ప ఏమీ లేదని హరీష్‌రావు విమర్శించారు. అంకెలగారడీ, మాటల గారడీ తప్ప ప్రభుత్వానికి పేదలపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదనే విషయం ఈ బడ్జెట్ ద్వారా అర్థమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రజలకు అభయహస్తమని హామీ ఇచ్చారని, ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా రిక్తహస్తమే మిగిల్చారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లు కాలేదుగానీ మూడున్నర లక్షల కోట్లు అప్పులు చేసిందని, తెచ్చిన ఆ అప్పుతో ఏం చేశారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో రాష్టాన్ని అగ్రస్థానంలో నిలబెడితే.. కాంగ్రెస్ తన రెండున్నరేళ్ల పాలనలో వెనుకపడేసిందని హరీష్‌రావు విమర్శించారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా భట్టి అంబేద్కర్ సూక్తులు, రాజ్యాంగ విలువలను వ్లలెవేశారని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనుక కూసోబెట్టుకుని రాజ్యాంగ విలువల గురించి ఆయన మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క గోరీ కట్టారని దెప్పిపొడిచారు. ఈ బ్జడెట్‌ను చూస్తే ఎన్నికల హామీలపై కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదనే విషయం అర్థమైందని అన్నారు. గతం కంటే 20పేజీలు పెంచారు తప్ప.. హామీలకు కేటాయింపులు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి.. అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారని ధ్వజమెత్తారు. సీఎం ప్రజలకే కాదని.. ఎమ్మెల్యేలకు సైతం అందుబాటులో ఉండటం లేదని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో 3లక్షల పింఛన్లు కట్ చేసి.. 2లక్షల కొత్త పెన్షన్లు ఇస్తామంటున్నారని అన్నారు. కోటీశ్వరులు సంగతి అటుంచి.. మొదట మహిళలకు ఇస్తామన్న రూ. 2,500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్, ఇందిరమ్మ పేర్లతో అమలవుతోన్న స్కీంలకు సైతం కేటాయింపులు ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్‌ది.. అభయ హస్తం కాదని.. రిక్త హస్తమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది మూడు ముక్కలాట తప్ప.. విజన్ లేదని దెప్పిపొడిచారు. బ్జడెట్‌లో అన్నివర్గాలకు మొండి చెయ్యి చూపారని ఆగ్రహించారు. మూడున్నర లక్షల కోట్లు అప్పులు తెచ్చి.. రేవంత్ చేసిందేమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సచివాలయం, కాళేశ్వరం, చెక్ డ్యాంలు కట్టామని ప్రస్తావించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను వెనుక కూర్చోపెట్టుకుని భట్టి.. రాజ్యాంగ విలువల గురించి మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహించారు. కాంగ్రెస్ హయాంలో స్కాంలు తప్ప.. స్కీంలు లేవని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

# కాంగ్రెస్ పై బురద రుద్దుతున్న బిజెపి నాయకులారా ఖబర్దార్

-మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు

చండూరు తెలంగాణ పత్రిక మార్చి 20

వ్యక్తిగత కారణాలతో జరిగిన గొడవను కాంగ్రెస్ పార్టీపై రుద్దుతున్న బీజేపీ నాయకులారా ఖబర్దార్ అంటూ చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు హెచ్చరించారు.ఆయన చండూరులో స్థానిక నాయకులతో కలిసి ప్రెస్ మీట్ లో మాట్లాడారు.రిమాండ్ కు పంపబడ్డ 16 మందిలో 12 మంది బిఆర్ఎస్ నాయకులు ఉండగా కేవలం నలుగురు మాత్రమే కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారన్నారు. చండూరులో బిఆర్ఎస్- బిజెపి నాయకులకు అక్రమ సంబంధం ఉండడంతో బిఆర్ఎస్ ను నిందించకుండా కేవలం కావాలనే కాంగ్రెస్ పార్టీ పైన బురద జల్లుతూ కాంగ్రెస్ గుండాలంటూ మాట్లాడుతున్నారు అన్నారు. కావాలనే కోమటిరెడ్డి బ్రదర్స్ కోడి బ్రదర్స్ పైన నిందలు మోపుతూ పిచ్చలవిడిగా మాట్లాడుతున్నారన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో 12 విడతల్లో 1970 మందికి కంటి ఆపరేషన్ చేయించారని అందులో 400 కుటుంబాలకు పైగా బిజెపి కుటుంబాలే ఉన్నాయన్నారు. బిజెపి నాయకులు కళ్ళుండి చూడలేని కబోదులు అన్నారు. డాక్టర్ జి.మనోహర్ రెడ్డి,నాగ వర్షిత్ రెడ్డి కూడా వస్తే వారికి కూడా కంటి ఆపరేషన్ చేయించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.



చండూరులో ఉండే ప్రశాంత వాతావరణన్ని బిజెపి నాయకులు చెడగొడుతున్నారని బిజెపి నాయకులు

రెచ్చగొడితే"డాక్టర్ జి.మనోహర్ రెడ్డి బిజెపికి పట్టిన దరిద్రం: మాజీ సర్పంచ్ కోడిగిరిబాబు డాక్టర్ జి మనోహర్ రెడ్డి నియోజకవర్గ బిజెపికి పట్టిన దరిద్రమని మాజీ సర్పంచి కోడిగిరిబాబు విమర్శించారు. ఆయనకు ఎన్నికల్లో ఎన్ని ఓట్లు వచ్చాయో ఒకసారి గుర్తు తెచ్చుకోవాలన్నారు.బిజెపి నుంచి పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు అంచులకు వచ్చారు అని గుర్తు చేశారు.గొడవకు కారణమైన దోటి కిరణ్ ఓ ఇసుక వ్యాపారి అని తుమ్మలపల్లి లో జరిగిన చిల్లర పంచాయతీని గొడవలు దాకా తీసుకువచ్చి పార్టీలకు రుద్దాదని అన్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి గొడవలో లేని వారిని కూడా రిమాండ్ పంపించారని తెలిపారు. ఎదుటి వర్గానికి కూడా దెబ్బలు తగిలాయని కానీ పోలీసులు వారి ఫిర్యాదును పట్టించుకోలేదన్నారు.దళితుడి పైన దాడి జరిగితే కనీసం పోలీసులు పిటిషన్ కూడా తీసుకోలేదు అన్నారు. ఇప్పటికైనా బాధితులకు న్యాయం జరగకపోతే త్వరలోనే చండూరు బంద్ కు పిలుపునిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కటకం రమేష్, వాసు, మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న,పున్న ధర్మేందర్, కల్లెట్ల మారయ్య, భీమనపల్లి శేఖర్,ఐయితరాజు మల్లేష్,బ్రహ్మం, డీలర్ వెంకన్న ఇరి వెంకటేశం, గజ్జల కృష్ణారెడ్డి,లతీఫ్ ఖలీల్,జన్ను, వెంకన్న, దశరథ,ఐమద్, నాగరాజు,పందుల సత్యం,రవి,బోడ వెంకటేశం, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ ప్రాముఖ్యత,పీత్రా పరమార్థం!



-లెక్చరర్ ఉమాశేషారావు



కామారెడ్డి, మార్చి 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

చాలామందికి తెలియని విష యం 'రమదాన్' అనేది ఒక నె ల చాలామంది రంజాన్ అని అంటారు కానీ రమదాన్ అని పిలవాలి. పవిత్రగంథం ఖురా న్ అవతరించింది ఈ నెలలో నే రమదాన్ పండుగకు మరో పేరు ఈద్ ఉల్ పిత్ర ఈ నెల లో ముస్లింలుభక్తిశ్రద్ధలతోఉప వాసాలు, పిత్రా,జకాత్ దానధ ర్మాలుచేస్తుంటారు.పండగలు మన జీవన స్రవంతిలో భాగ మై మనజాతీయతకుసంస్కృ తి వికాసానికి దోహదం చేస్తూ నే ఉంటాయి. పండుగ అనేది ఏ మతానికి సంబంధించినదై న సరే దాని వెనుక ఒక సందే శం దాగి ఉంది.పండగ మాన వాళికి హితన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రం గా జరుపుకునే రమదాన్ పం డుగ సైతంమాన వాళికి హితా న్ని అందిస్తుంది. ముస్లింలు చంద్రమాన క్యాలెండర్ అను సరిస్తారు.చంద్రమానాన్నిఅను సరించే ఇస్లామీయ క్యాలెండ ర్ 9వ నెల రమదాన్ దీన్ని ముస్లింలు అత్యంత పవిత్ర మైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం దివ్య ఖురాన్ గ్రంథం ఈ మాసంలో ఆవిర్భ వించడమే, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్మాసంఖురా న్ ప్రకారము రంజాన్ నెలలో విధిగా ఆచరించవలసిననియ మం ఉపవాసం. ఉపవాసాన్ని పారశి భాషలో రోజా అని అం టారు.సౌమ్ అని అరబ్బీ లో పిలుస్తారు.ఈ ఉపవాస వీధి ని గురించి దివ్య ఖురాన్ గ్రంథం వివరిస్తుంది. విశ్వాసు లారా గత దైవప్రవక్తలనుఅను సరించే వారికి ఎలా ఉపవాసా లు విధిగానిర్ణయించబడ్డాయో అలాగే మీలో భయ భక్తులు జనించడానికి అదేవిధంగా ఇప్పుడు మీకు కూడా ఉప వాసాలు నిర్ణయించబడ్డాయి. ఈ మాసంలో ఆచరించేసత్కా ర్యాల లో పిత్రా ఒక్కటి. పిత్రా అన్న పదం ఇఫ్తార్ నుండి వ చ్చింది. అంటే శాబ్దికఅర్థంఉప వాస విరమణ అన్నమాట. సదఖయే ఫిత్రు అంటే రోజా విరమణకు సంబంధించిన దానము అని అర్థం.ధర్మశాస్త్ర పరిభాష లో సదాకాయే ఫిత్రు అంటే ఉపవాస దీక్షలు పాటిం చే టప్పుడుజరిగినలోపాలకు పొరపాట్లకు పరిహారంగా రమ దాన్ నెలలో విధిగా చెల్లించవ లసిన దానమన్నమాట. రోజా లు విధిగా నిర్ణయించిన నాటి నుండే పిత్రాలు కూడా తప్ప నిసరిగా చెల్లించాలని మమ్మ ద్ ప్రవక్త ఆదేశించారు. ఆ కా లంలో ప్రజలు ముఖ్యఆహారం గా వినియోగించే పదార్థాలనే పరిగణ లోకి తీసుకొని పిత్రా లు చెల్లించే వారు. హజ్రత్ అబూ సయ్యద్ కుత్రి ఇలా చెప్పారు. ప్రవక్త వారి కాలం లో మేము ఈదుల్ పిత్రా లు దానంగా ఒక పరిమా ణమం త పదార్థాలను ఇచ్చే వాళ్లం ఆకాలంలోయావాలు ,ఎండుద్రాక్ష ,ఖర్జూరం ,జున్ను తదిత రాలు ముఖ్య ఆహార పదార్థా లు గా ఉండేవి ఒక కుటుంబం లో ఎంతమంది ఉంటే వారం దరి తరపున కుటుంబ యజ మాని పిత్రా చెల్లించాలి.పండు గ నమజ్ కంటే ముందుజన్మిం చిన శిశు వు తరపున కూడా తల్లిదండ్రులు పిత్రా చెల్లించా లి. పండుగ కంటే ముందే ఈబాధ్యత నెర వేర్చుకోవాలి. సా అంటే పావు తక్కువ రెం డు షేర్లు,మరీనా కాలాన్ని బ ట్టి కొన్ని మార్పులుచోటుచేసు కున్నాయి.కనీసం ఈద్ నమా జ్ కు వెళ్లే ముందు అయినా చెల్లించాలి. మూడు నాలుగు రోజులు ముందు చెల్లి స్తే లబ్ధి దారుల పండుగ సామాగ్రిని కొనుక్కోవడానికి వీలుగా ఉం టుంది. పండుగ సంతోషంలో అందరినీ భాగస్వాములను చేయడమే దీనియొక్కముఖ్య ఉద్దేశం. ఈ నెలలో మరో ము ఖ్య మైన విషయం జకత్ దీ నిని పేదల ఆర్థిక హక్కుగా పేర్కొంటారు. దీని ప్రకారం ప్రతి ధనికుడు సంవత్సరాం తంలో తన సంపద నుండి 30 శాతం చొప్పున ధన, వస్తు కానుకల రూపంలో పేదలకు ఇస్తారు. పేదవారు కూడా సం తోషంగా పండుగ జరుపు కోవడానికి ఇది వీలు కల్పి స్తుంది. ఈ మాసంలో మరొక ప్ర త్యేకత శవ్వాల్ నెల వంక ప్రత్యక్షమైన తర్వాత ఉపవా స వ్రతా న్ని విరమించి మరుస టి రోజు ఈదుల్ పిత్తర్ పండు గను జరుపుకుంటారు. శవ్వా ల్ను ఎలా మొదటి రోజునజరు పుకునే పండుగను ఈదుల్ ఫిత్తర్ అంటారు. రంజాన్ మాసం పుణ్యకార్యాల వైపు దృష్టి మరచి చైతన్యాన్ని కలి గించి ముందుకు సాగే ధైర్యా న్నిస్తుంది. ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు ధరించి పండుగ నమా జును ఊరి బయట నిర్ణీత ప్రదే శాలైన ఈద్గాలలో చేస్తా రు.అనం తరం ఒకరికొకరు ఈద్ ముబా రక్ చెప్పుకుంటా రు. ఈ నెలలో జరిగే ఇఫ్తార్ విందు హిందూ ముస్లింలఆత్మీ యతకు నిదర్శనం మహ్మద్ ప్రవక్త ఆశీస్సు లతో మనిషి సత్ప్ర వర్తన దిశ లో సాగ డా నికి ఈ నెల ఎంతో తోడ్పడు తుంది.అంత సృష్టికర్తకేచెందు తుంది.సుఖర్మ చేయ డమే మనిషి విధి అని ఖురాన్ చెపుతుంది

# యువతిని ప్రాణాపాయం నుండి కాపాడిన సబ్ కలెక్టర్

-కామారెడ్డి , మార్చి 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా మహమ్మద్నగర్ మండలం, బుర్గల్ గ్రామంలో చోటుచేసుకున్న సంఘటనలో ధైర్యసాహసం ప్రదర్శించి యువతిని కాపాడిన బాన్స్వాడ సబ్ కలెక్టర్ డా. కిరణ్మయి,ఐఏఎస్ గురువారం స్రవంతి అనే యువతి కుటుంబ విభేదాల నేపథ్యంలో గ్రామంలోని సుమారు 60 అడుగుల ఎత్తైన స్థిర నీటి ట్యాంక్పైకి ఎక్కిన సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న సబ్ కలెక్టర్ పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా డా. కిరణ్మయి స్వయంగా 60 అడుగుల ట్యాంక్పైకి ఎక్కి, యువతిని ఓదార్చుతూ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆమెతో చర్చలు జరిపి, నమ్మకం కల్పించి సురక్షితంగా కిందికిదించేలా కీలక పాత్ర పోషించారు. ఎల్లారెడ్డి ఫైర్ స్టేషన్





సిబ్బంది, పోలీసులు, గ్రామ సర్పంచ్ , స్థానిక పెద్దల సమన్వయంతో యువతిని ఎటువంటి ప్రమాదం లేకుండా కిందికి దించారు. ప్రస్తుతం యువతి సురక్షితంగా ఉంది. సబ్ కలెక్టర్ ఈ ఘటనలో చురుకుగా స్పందించి యువతిని



రక్షించారు.

## డిసిసి ఉపాధ్యక్షునిగా ఐరన్ నరసయ్య నియామకం

కామారెడ్డి ,మార్చ్ 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామపంచాయతీ సర్పంచ్ గా రెండోసారి ఎన్నికైన ఐరన్ నరసయ్య జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ నియామకం చేసింది. మేరకు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ఐరన్ నరసయ్యను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలను గ్రామస్థాయిలో పార్టీ ప్రచారం కోసం ప్రభుత్వం చేవడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం జరిగేలా కృషి చేస్తానని ఆయన అన్నారు.

## జెండాగల్లి హనుమాన్ దేవాలయంకు దాత సహకారంతో బోరు

-తండ్రి జ్ఞాపకార్థం మంచినీటి బోరు వేసిన దాతలు

భిక్కనూరు మార్చి 20 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో జెండాగల్లి హనుమాన్ దేవాలయంకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం, త్రాగునీటిని దృష్టిలో పెట్టుకొని కీర్తిశేషులు గుండె కిష్టయ్య ముదిరాజ్ జ్ఞాపకార్థం వారి కుమారులు అన్న తమ్ముడు కలిసి,గుండె స్వామి ముదిరాజ్, గుండె బాబు ముదిరాజ్ మంచినీటి బోరు వేయించారు,అదేవిధంగా దేవాలయంకు చుట్టూ కావలసినటు వంటి జాలి ఏర్పాటు చేశారు, వీరు చేసినటువంటి సేవను గుర్తించి కాలనీవాసులు దేవాలయం కమిటీ, భక్తులు అభినందించారు. ఈ క్రమంలో దాతలు మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే ఈ జెండాగల్లి హనుమాన్ దేవుడు అని స్వామివారి అనుగ్రహం మాకుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని కోరుతూ ఆనందం వ్యక్తపరిచారు.



## విద్యార్థులతో కలసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి, మార్చి 20,( తెలంగాణ పత్రికా జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం జుక్కల్ మండలంలో పర్యటించి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం కింద జుక్కల్ మండలంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల పనుల పురోగతిని సబ్ కలెక్టర్ కిరణ్మయి తో కలిసి పరిశీలించారు. నిర్మాణ నాణ్యత, పనుల వేగం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

తదనంతరం ఆక్సిజన్ పార్క్ను సందర్శించి అక్కడి అభివృద్ధి పనులను పరిశీలించారు. పార్క్లో వృక్షాల సంరక్షణ, ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆపై కేజీబీవీ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. ఈ రోజు మెనూలో క్యారెట్ కర్రీ, సాంబారు, టమాట చారు, కోడి గుడ్డు, పెరుగు, నెయ్యి అందిస్తున్నట్లు గమనించారు. ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారితో ముచ్చటిస్తూ వారి విద్య, వసతి, ఆహారం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఇందులో పీడీ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, రాజు, మురళి, తహసిల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

కుల మతాలకతీతంగా సేవ స్ఫూర్తి పౌండేషన్ సేవలు.

## మడిపెల్లి మల్లేష్ సేవా స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు.



గోదావరిఖని మార్చి 20( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ లోని ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా శుక్రవారం రోజున నిత్యావసర సరుకులను సేవ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అందించారు ఈ కుటుంబాలు రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని నిరుపేదలు ఉన్నారని పండగ ఒకరింటికి కన్నీరు కాకూడదని పండగను అందరూ ఆనందంగా కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని సంకల్పంతో ముస్లిం సోదరి సోదరులకు నిత్యవసర సరుకులు అందించి వారి ముఖంలో సంతోషాన్ని చూడాలన్నదే నాధ్యేయమని ఇది దాదాపు ఆరు సంవత్సరాల నుండి అందిస్తున్నామని సేవ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు. ఒకటోవ డివిజన్ లోని ప్రజలు ఆనందంగా సుఖ సంతోషాలతో గడపాలని వారి కోసం దేనికైనా మీడియా ఇంచార్జీ గుర్రాల మల్లేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల వివేక్, మిరియాల వెంకట్ రావు,మని,సాయి తేజ,చిన్న వెంకట్,కదాసి శ్రీనివాస్,వినయ్,వంశీ,ప్రజలు మరియు కార్యకర్తలు సేవాస్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రంజాన్ పండగ తోఫా ల పంపిణీ

**మాడ్గులపల్లి//నల్గొండ//మార్చి20: (తెలంగాణ పత్రిక): –**

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముస్లిం సోదరులు జరుపుకునే రంజాన్ పండగ ను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు తోఫా కిట్లను మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లిం సోదరులకు డిప్యూటీ తాసిల్దార్ కత్తుల సైదులు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని, అన్నారు. శు క్రవారం రోజు చెరువుపల్లి కుక్కడం గ్రామాలలో రంజాన్ పర్వదినం సందర్భంగా పేద ముస్లింలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన రంజాన్ తోఫా లను మండల ఆర్ ఐ సత్యనారాయణ, స్థానిక గ్రామ సర్పంచ్ వడ్డె సైదిరెడ్డి మరియు ప్రజా



ప్రతినిధులు ముస్లిం మత పెద్దలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిటి కత్తుల సైదులు మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని పేద ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపు కోవాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తోఫా లు అందించడం జరిగిందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని మాడ్గులపల్లి మండల పరిధిలోని గ్రామాలకు100 రంజాన్ తోఫా



కిట్లను కేటాయించగా మండలంలోని చెరువుపల్లి, కుక్కడం, మస్జిద్ కమిటీలకు అందజేసి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ముస్లిం మత పెద్దలతో కలిసి పేద ముస్లింలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు వార్డు మెంబర్లు ముస్లిం మత పెద్దలు, మైనార్టీ సోదరులు, నాయకులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# భిక్కనూరు పట్టణ వాసికి కీలక భాధ్యతలు

**–జిల్లా కార్యదర్శిగా లింగాల రాజబాబు గౌడ్ నియామకం**

**భిక్కనూరు మార్చి 20(తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )**

భిక్కనూరు పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది, యువనాయకుడు లింగాల రాజబాబు గౌడ్‌కు జిల్లా కాంగ్రెస్ కమిటీలో కార్యదర్శిగా కీలక బాధ్యతలు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు,ఈ నియామక పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ సమక్షంలో నియామక పత్రాన్ని స్వీకరించారు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా నియమించారు. రాజబాబు గౌడ్ భిక్కనూరు ప్రాంతంలో యూత్ కాంగ్రెస్ నాయకుడిగా చురుకైన పాత్ర పోషిస్తూ,పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



అవసరమైన వారికి సహాయం అందిస్తూ,ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా స్థానిక ప్రజల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. ఇప్పటివరకు పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి,ఈ పదవిని అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఆయన నియామకం పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజబాబు గౌడ్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుండి పనిచేస్తానని, పార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని చెప్పారు. స్థానిక ప్రజలు కూడా ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు, ఈ క్రమంలో పి,సి,సి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, భిక్కనూరు గ్రామ ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెద్ద బచ్చ గారి మహిపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా మార్చి 23న ‘చలో హైదరాబాద్’ పిలుపు

**కొత్తగూడెం, మార్చి 20 (తెలంగాణ పత్రిక):**

నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ మార్చి 23న హైదరాబాద్‌లో నిర్వహించనున్న “చలో హైదరాబాద్” కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం బంగ్లోస్, బాబు క్యాంపు ప్రాంతాల్లో పోస్టర్ ఆవిష్కరణతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర నాయకులు కామ్రేడ్ గౌని నాగేశ్వరరావు, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్. సంజీవ్ మాట్లాడుతూ, కరోనా సమయంలో కార్మికులను




ఇళ్లకు పరిమితం చేసి పరిశ్రమలను మూసివేసిన ప్రభుత్వం, అమరుల త్యాగాలతో సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించేవిగా మారాయని, ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టే యత్నం జరుగుతోందని పేర్కొన్నారు. మహిళలకు రాత్రి పూట పని నిబంధనలు తీసుకురావడం, కార్మికులను కార్పొరేట్ వ్యవస్థకు అనుకూలంగా మార్చే విధంగా ఈ కోడ్‌లు ఉన్నాయని విమర్శించారు. లేబర్ కోడ్‌లను పూర్తిగా రద్దు చేసే వరకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని, మార్చి 23న హైదరాబాద్‌లోని సెంట్రల్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్, రాజేష్, మణెమ్మ, నాగక్క, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జైపాల్ సింగ్ ముండా 56 వ వర్ధంతి వేడుకలు

**ఘన నివాళిలు అర్పించిన ఆదివాసీలు**

**జైపాల్ సింగ్ ముండా జీవిత చరిత్రని పాఠ్య పుస్తకంలో చేర్చాలి**

**ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డిమాండ్**

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– మార్చి 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–**





మహబూబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో, జైపాల్ సింగ్ ముండా 56 వ వర్ధంతి వేడుకలను అయన చిత్ర పటానికి స్థానిక సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ పూలమాల వేసి, నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు. అనంతరం తుడుం దెబ్బ నాయకులు మాట్లాడుతూ.. జైపాల్ సింగ్ ముండా (1903–1970) ప్రముఖ ఆదివాసీ ఉద్యమ నాయకుడు, హాకీ క్రీడాకారుడు, రాజ్యాంగ పరిషత్ సభ్యుడు. 1928 సంవత్సరంలో ఒలంపిక్స్ లో స్వర్ణ పథకం గెలిచిన భారత హాకీ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించాడు. జార్ఖండ్ ఆదివాసి ఉద్యమానికి పితామహుడుగా, ఆదివాసి హక్కుల కోసం రాజ్యాంగ ముసాయిదా కమిటీలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కు పలు సూచనలు ఇస్తూ.. చర్చ జరిపి ప్రత్యేకంగా 5, 6 షెడ్యూల్ ల ఏర్పాటుకు ముఖ్యపాత్ర వహించాడు. ఆదివాసీల సమస్యల కోసం, మధ్య భారత దేశంలో వారికి ప్రత్యేక మాతృభూమిని సృష్టించడం కోసం ప్రచారకర్తగా ఎదిగాడు. చోట నాగపూర్ లోని ఆదివాసీలు అతన్ని మారంగ్ గోమేకే అని పిలుస్తారు. (సంతాలి భాషలో గొప్ప నాయకుడు) అని అర్థం. ముండా ఒక ప్రతిభవంతుడైన వక్త, భారత రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగ సభలో భారత దేశ గిరిజన జనాభాకు ప్రాతినిధ్య వహించారు. ఆయన చేసిన ఒక ప్రసిద్ధి ప్రసంగం నుండి ఈ క్రిందిది ఒక ఉల్లేఖనం ఇందులో అయన లక్ష్యాలు తీర్మానాన్ని స్వాగతిస్తూ.. భారతీయ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రముఖంగా ప్రస్తావించారు. జైపాల్ సింగ్ ముండా జైపాల్ సింగ్ ముండా 1903 జనవరి 3న, బ్రిటిష్ ఇండియా బెంగాల్ ప్రెసిడెంట్ లోని రాంచిలో ముండా కుటుంబం లో రాధామణి, అమ్రు పహాన్ దంపతులకు జన్మించాడు. 1970 మార్చి 20న న్యూఢిల్లీ లో, తన నివాసంలో 67 సంవత్సరాల వయసులో సెరిబ్రల్ హిమరైజ్ కారణంగా మరణించాడు. జైపాల్ సింగ్ ముండా ఒక విద్యావంతుడు గా, రాజకీయ నాయకుడిగా, హాకీ క్రీడాకారుడుగా 1928లో భారత జట్టుకు కెప్టెన్ గా, రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా వ్యవహరించారు. 2013లో రాంచీలో ఆయన పేరుతో ఒక స్టేడియం ప్రారంభించారు. జైపాల్ సింగ్ ముండా స్టేడియం ను ఇందిరా గాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ అమర్ కాంటాక్ట్ లో, వీసీ ప్రొఫెసర్ టీవి కట్టి మణి 2019 లో ప్రారంభించారు. జైపాల్ సింగ్ ముండా గొప్పతనాన్ని బావి తరాలకు తెలిసేలా అయన జీవిత చరిత్ర ని పాఠ్య పుస్తకం లో చేర్చాలి అని ఆదివాసీలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కుంజ నర్సింగ రావు, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూణేం సందీప్, కొత్తగూడ తుడుం దెబ్బ నాయకులు కల్తీ వీర స్వామి, (బొట్టు) ఇర్ప వెంకన్న, మాజీ సర్పంచ్ జీుచీజ జే ఎల్ ఎన్ వై సి. అధ్యక్షుడు మల్లెల రణదీర్, ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు కల్తీ ఎల్లయ్య, చాట్ల పొట్టయ్య, సిద్దబోయిన నాగేశ్వరావు, గుంజేడు ముసలమ్మా ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ సోలెం వెంకన్న , ఎమ్మార్పీఎస్ నాయకులు మీడతపల్లి యాకన్న, తదితరులు అర్పించారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ పండుగకు గాను ఈద్ క తోఫా,శంషోద్దీపూర్ గ్రామంలో

**తెలంగాణ దినపత్రిక రాయికోడ్ మండల్ : మార్చ్ 20**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి సార్ గారు ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండగ సందర్భంగా ఈరోజు ఈద్ క తోఫా శంషోద్దీన్ పూర్ గ్రామ ముస్లిం సోదరులకు ఇవ్వడం జరిగింది.ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ సారు గారి ఆదేశానుసారం ఈరోజు శంషోద్దీన్ గ్రామంలో రంజాన్ పండుగ బహుమతిని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైకోడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు శంషోద్దీన్ పూర్ గ్రామ ఉపసర్పంచ్ హే భతి తుకారాం ఆత్మ కమిటీ అధ్యక్షులు రాసగొని ప్రకాష్ అలాగే శంషోద్దీన్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండూరు వెంకట్ బాలాజీ సంతోష్ వడ్డే నగేష్ శిరూర్ రమేష్ వడ్డే బేతప్ప పట్లోళ్ల సందీప్ నందం విట్టల్, అతిమెల ప్రకాష్ మొహమ్మద్ కాజోద్దీన్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# బడ్జెట్ లో కార్మిక వర్గానికి మొండి చేయి

**ఎన్నికల లో ఉద్యోగ – కార్మిక వర్గానికి ఇచ్చినా హామీలు నీటి మూటలేనా ?**

**బి ఆర్ టి యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**

**నర్సంపేట మార్చి 20 తెలంగాణ పత్రిక**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026–27 బడ్జెట్ లో కార్మిక వర్గానికి మొండి చేయి చూపారని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు తెలిపారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బడ్జెట్లో నిధులు కేటాయింపు లేకుండా ఏ విధంగా నెరవేరుతాయి అని ప్రశ్నించారు. ఇప్పటికీ మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఉద్యోగ కార్మిక వర్గానికి నిధుల కేటాయింపు జరగలేదని ఆశలకు అంగన్ వాడి లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు 18 వేల రూపాయల చొప్పున మధ్యాహ్న భోజన కార్మికులకు వివోఏలకు, ఆర్పి లకు 10000 రూపాయల చొప్పున మున్సిపల్ కార్మికులకు ,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు 24 వేల రూపాయల చొప్పున అసంఘటిత కార్మికుల సంక్షేమానికి సంక్షేమ బోర్డు ఆటో కార్మికులకు పదివేల రూపాయల భృతి ఇస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు గడిచిన బడ్జెట్ కేటాయింపులు లేకుండా వేతనాలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. ఒకపక్క కార్మికులు తమ వేతనాల కోసం సమ్మెలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# మిర్యాలగూడ పట్టణ హిందూ స్మశాన వాటికను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

**–స్మశానవాటికలల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని అధికారులు ఆదేశించిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్**





**మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 20: (తెలంగాణ పత్రిక): –**

మిర్యాలగూడ పట్టణంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ హిందూ శ్మశానవాటికను సందర్శించి అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్మశానవాటికలోని ప్రతి భాగాన్ని పరిశీలిస్తూ పరిశుభ్రత, పారిశుధ్యం, మరియు మొక్కల సంరక్షణ, నీటి సరఫరా వంటి వాటిపై దృష్టి కేంద్రీకరించారు. శ్మశానవాటిక పరిసరాలు పూర్తిగా శుభ్రంగా, హైజీనిక్‌గా ఉన్నాయా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించి అక్కడి పరిస్థితులపై అధికారులతో చర్చించారు. అదే విధంగా అక్కడికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు సక్రమంగా అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా నీటి సరఫరా నిరంతరం ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శ్మశాన వాటికలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడం, ప్రజలకు గౌరవప్రదమైన వాతావరణం కల్పించడం కోసం అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్మశానవాటికను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని తెలిపారు.

## దక్షిణ కాశీ ప్రధాన అర్చకులు శ్రీ కొడకండ్ల రామగిరిశర్మకు రాష్ట్రప్రభుత్వ ఉగాది పురస్కారం

**-ఈ పురస్కారంతో రాష్ట్ర నలుమూలలకు దేవాలయం చరిత్ర వ్యాప్తి చెందింది**



**భిక్కనూరు మార్చి 20 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**

భిక్కనూరు మండల కేంద్రంలో గల దక్షిణ కాశీగా పేరుగాంచిన పుణ్యక్షేత్రం శ్రీసిద్ధరామేశ్వర స్వామి స్వయంభూలింగ మహాక్షేత్రంలో అలయ ప్రధాన అర్చకులు శ్రీ కొడకండ్ల రామగిరిశర్మను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం పురస్కరించుకొని హైదరాబాదు రవీంద్ర భారతిలో అధికారికంగా నిర్వహించే అర్చకుల, వేదపండితుల ఉగాది పురస్కారాలకు గాను కామారెడ్డి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భిక్కనూరు శ్రీ సిద్ధరామేశ్వర స్వామి (స్వయంభులింగ )మహాక్షేత్రం ఆనువంశ అర్చకులు శ్రీ కొడకండ్ల రామగిరిశర్మను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ,దేవాదాయ శాఖ డైరెక్టర్/ కమీషనర్ ఎం.హనుమంతరావు చేతులమీదుగా ఉగాది గురువారం రోజున ఉదయం రవీంద్ర భారతిలో జరిగిన శ్రీ పరాభవనామ సంవత్సర నూతన ఉగాది వేడుకల్లో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర పి,సి,సి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అదనపు కమిషనర్లు శ్రీనివాసరావు,కృష్ణవేణి,రీజనల్ జాయింట్ కమిషనర్ ఎం రామకృష్ణారావు,ఉప కమిషనర్ వినోద్ రెడ్డిలతో బాటు రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుండి వచ్చిన వేదపండితులు,అర్చకులు హాజరయ్యారు.

## కార్యకర్తలు పార్టీ కోసం సమిష్టిగా కృషి చేయాలి

**-మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్**



**ముధోల్:20మార్చ్(తెలంగాణ పత్రిక)**

నియోజకవర్గ కేంద్రంలోని ఆయా మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ అన్నారు. శుక్రవారం బైంసా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్మల్ జిల్లా డీసీసీ కమిటీ సభ్యులుగా ఎన్నికైన సభ్యులకు సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డీసీసీ జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులకు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతన జిల్లా కమిటీ సభ్యులు సైనికులుగా పనిచేయాలన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా సమస్యలను పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన జిల్లా కమిటీ సభ్యులను ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## దళిత ఎమ్మెల్యే పై బీజేపీ నాయకులు చేసిన దాడి హేయమైన చర్య

**-ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు రామగిరి బానేష్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 20,(తెలంగాణ పత్రిక )**



తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్ పై బీజేపీ గుండాలు చేసిన దాడిని ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు రామగిరి బానేష్ తీవ్రంగా ఖాడించారు.దళిత ఎమ్మెల్యే అని చూడకుండా కోడిగుడ్లతో దాడి చేయడం పిరికి పందల చర్య అని సూచించారు. ఖాబర్దార్ బీజేపీ నాయకుల్లారా దళితుల జోలికి వస్తే ఊరుకొనేది లేదని, కేంద్ర హోమ్ సహాయక మంత్రి బండి సంజయ్ తన పదవికి రాజీనామా చేయాలని అయన డిమాండ్ చేశారు.ప్రజా స్వామ్య దేశంలో దళితులపై అందులో ఒక ఎమ్మెల్యే పై దాడి జరిగితే చూస్తూ ఊరుకోవాలా అని మండిపడ్డారు. బీజేపీ నాయకుల్లారా మరోసారి ఇలాంటి దాడులు పునరావృతం అయితే దళితుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.

# గ్యాస్ వినియోగదారులు నిబంధనలు పాటించాలి







**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**మార్చి 20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

గృహ అవసరాలకు గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకునే వినియోగదారులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గ్యాస్ సిలిండర్ల కొరత, బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు అంటూ కొన్ని మీడియాల్లో వస్తున్న వార్తల నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని హెచ్.పీ గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ గోదాము ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్యాస్ సిలిండర్ల సరఫరా పై అక్కడి యాజమాన్యంతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ బుకింగ్, సరఫరా ప్రక్రియలో ప్రజలు అవగాహనతో వ్యవహరించాలని సూచించారు. గ్యాస్ బుకింగ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనల ప్రకారం ప్రతి సిలిండర్ బుకింగ్‌కు మధ్య 45 రోజుల గ్యాప్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈ గడువు పూర్తికాకముందు మళ్లీ బుకింగ్ చేయడానికి ప్రయత్నిస్తే ఓటిపి నంబర్ రాదని, కాబట్టి ప్రజలు అనవసరంగా గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్దకు రావద్దని సూచించారు. గృహ అవసరాలకు గ్యాస్ బుకింగ్ సంబంధించి గతంలో వచ్చిన మెసేజ్లో ఉన్న తదుపరి బుకింగ్ తేదీ చూసుకుని ఆ తేదీకి మాత్రమే బుకింగ్ చేయాలని, గ్యాస్ బుక్ చేసిన వారికి సంబంధిత గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది నిర్దేశిత సమయంలోగా వినియోగదారుల ఇంటి వద్దకే వచ్చి సిలిండర్లను సరఫరా చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్ద గందరగోళం నివారించేందుకు ఓటిపి వచ్చిన వారికి ఒక లైన్ ఏర్పాటు చేసి సిలిండర్లను సరఫరా చేయాలన్నారు. అలాగే ఓటిపి రాని వారికి అవసరమైన సమాచారాన్ని అందించేందుకు ప్రతి గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ హెల్ప్ డెస్క్ వద్ద వినియోగదారులకు బుకింగ్ స్టేటస్, ఓటిపి సమాచారం, తదుపరి బుకింగ్ తేదీ, తదితర వివరాలను అందించాలన్నారు. గ్యాస్ బుకింగ్‌కు సంబంధించి నిర్దేశిత గ్యాస్ బుక్ లోని కన్స్యూమర్ నెంబర్ తో రిజిస్టర్ అయిన మొబైల్ నెంబర్ నుంచే వినియోగదారులకు ఓటిపి వస్తుందని, మొబైల్ నెంబర్ మార్పులు అనుమతించబడవని తెలిపారు. ఇది బ్లాక్ మార్కెటింగ్ నివారణ కోసం తీసుకున్న చర్యగా పేర్కొన్నారు. ప్రతి గ్యాస్ సిలిండర్‌కు ప్రత్యేక సీరియల్ నెంబర్ ఉంటుందని, సిలిండర్ దుర్వినియోగం లేదా ఇతరులకు మళ్లింపు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత వినియోగదారుడు మళ్లీ గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసుకున్నప్పుడు డెలివరీ సమయంలో ఇదివరకు ఇచ్చిన సిలిండర్ ను నంబర్ సరిచూసుకుని గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో అమ్ముకునే వారిపై అవసరమైతే పోలీస్ కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 8 ఏజెన్సీల పరిధిలో గృహ అవసరాలకు సంబంధించి 86896, వాణిజ్య అవసరాలకు సంబంధించి 254 గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు సుమారు. 943 గృహ అవసరాల గ్యాస్ బుకింగ్ లు జరుగుతున్నట్లు చెప్పారు. జిల్లాకు రోజుకు సుమారు 942 గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని, గ్యాస్ కొరత ఎక్కడా లేదని స్పష్టం చేశారు. ప్రజలు భవిష్యత్తులో గ్యాస్ కొరత రావచ్చేమోనని అనుమానాలతో ముందుగానే బుక్ చేసుకోవడం వలన ఆయా గ్యాస్ ఏజెన్సీల వద్ద వినియోగదారులు సిలిండర్ల కోసం బారులు తీరాల్సి వస్తుందని పేర్కొన్నారు. వినియోగదారులు అపోహలను వీడి అనవసరంగా భయపడకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలోనే గ్యాస్ సిలిండర్ ల కోసం బుకింగ్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రదేశాల్లో సమగ్ర వివరాలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వినియోగదారులకు ప్రతి రోజు గ్యాస్ సిలిండర్ల సరఫరా, బుకింగ్స్, ఫిర్యాదులపై నివేదికలు సమర్పించాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కేజీబీవీలు, గురుకులాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు సిలిండర్ల కొరత లేకుండా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డి ఎం సివిల్ సప్లయ్ క్రిష్ణ వేణి, డి టి విజయ్ కుమార్, సర్పంచ్ కాకుల మద్రి శ్రీలత, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు, తదితరులున్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి





**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులల్లో వేగం పెంచాలి.**

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**మార్చి 20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

సామాజిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రం లోని గదులను, వార్డులను, అటెండెన్స్ రిజిస్టర్ ను, లాబ్, మెడికల్ స్టార్ గది, లేబర్ రూమ్ పరిసరాల పరిశు భ్రతను పరిశీలించారు. అదేవిధంగా వార్డులలో చికిత్స పొందుతున్న రోగుల వివరాలను, వారికి అందుతున్న వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన బాలికలు హెచ్పీవీ వ్యాక్సిన్ వేసుకోవాలని గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఇది ఒక మంచి అవకాశం అని తెలిపారు. ఇప్పటివరకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమందికి ఇవ్వడం జరిగిందని, వైద్యులు,సిబ్బంది విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని, నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, వైద్యులు,సిబ్బంది విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని, నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, సామాజిక ఆరోగ్య కేంద్రంలో రిపేర్లు గాని ఇతర పనులు ఏమైనా ఉన్నట్లయితే అంచనా వేసి ములుగు జిల్లా కార్యాలయానికి పంపించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని వివిధ దశలలో నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లను పరిశీలించి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ ఫర్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ జగదీశ్వర్, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ సురేష్, ఏటూరు నాగారం సర్పంచ్ శ్రీలత, ప్రజా ప్రతినిధులు, ఇతర ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం- పేదలకు కార్పొరేట్ వైద్యం







**కోదాడ, మార్చి 20(తెలంగాణ పత్రిక)**

:కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని పబ్లిక్ క్లబ్ నందు శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్వర్గీయ పైడిమర్రి జానకి జ్ఞాపకార్థం, నిర్వాహకులు కోదాడ మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు మార్గదర్శకత్వంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ మలక్ పేట సౌజన్యంతో ఈ శిబిరన్ని ఏర్పాటు చేశారు.సుమారు 4,000 రూపాయల విలువైన ఈసీజీ మరియు 2ఎకో పరీక్షలను రోగులకు ఉచితంగా నిర్వహించారు. కార్డియాలజీ, డయాబెటిక్ మరియు ఆర్థో స్క్రీనింగ్ విభాగాలకు చెందిన నిపుణులు 500 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా పైడిమర్రి సత్తిబాబు మాట్లాడుతూ, సామాన్యులకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతోనే మెగా హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాస్ట్ సెక్రటరీ ప్రవీణ, రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, ఉపాధ్యక్షులు సుధాకర్, పైడిమర్రి వెంకటనారాయణ, వ్యవస్థాపకులు గాదంశెట్టి శ్రీను, పైడిమర్రి నారాయణరావు, కొత్తూరు శ్రీనివాసరావు, మేళ్లచెరువు కిషోర్, ఇమ్మడి రమేష్, శంకర్ రావు,హనుమంతరావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**-బిజెపి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి 20,(తెలంగాణ పత్రిక)






రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన కూడా ఇప్పటివరకు ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు.బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పిలుపుమేరకు శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నయవంచనకు గురిచేసిందని మండిపడ్డారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. అక్కడక్కడ కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇల్లు కేటాయించి నిజమైన అర్హులకు అన్యాయం చేశారన్నారు. కమిషన్ల కోసం ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ నాయకులు అమ్ముకుంటున్నారని, బెల్లంపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల విషయంలో జరిగినటువంటి అవకతవకల మీద కోర్టు స్టే తెచ్చుకోవాల్సినటువంటి పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు.ఈ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఒక్క వృద్యాప పించను, వితంతు పింఛను గాని నూతనంగా మంజూరు చేసింది లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆడబిడ్డలకు ఇస్తామన్న స్కూటీల ఊసే లేదన్నారు. గత పంచాయతీ ఎన్నికల సమయంలో రైతులకు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వకుండా రైతులను మోసం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందారని ఆయన అన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో కేవలం బిజెపి ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తారని ఉద్దేశంతో రైతుబంధు ఇస్తామని ప్రకటించడం రైతులను దగా చేయడం కోసమే అని ఆయన పేర్కొన్నారు. మంచిర్యాల మార్కెట్ రోడ్ లో రోడ్డు వెడల్పు పేరుతో అభివృద్ధి పేరుతో ఇష్టా రీతిన ఇళ్లను షాపులను కూల్చివేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసారని ఉద్దేశంతోనే ఈరోజు కక్షపూరితంగా కూల్చివేతలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కొంతమంది అధికారులు కూడా కాంగ్రెస్ నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని పద్ధతి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, సుస్థిరమైన పాలన అందించి అవినీతి అధికారులపై చర్యలు తీసుకునే విధంగా పరిపాలన ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే అమరాజుల శ్రీదేవి, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, జిల్లా ప్రధాన కార్యదర్శులు దుర్గం అశోక్ , వంగపల్లి వెంకటేశ్వరరావు, ఎనగందుల కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు అక్కల రమేష్, పట్టి వెంకటకృష్ణ, కోడి రమేష్, కమలాకర్ రావు, జోగుల శ్రీదేవి, ముత్తె సత్తయ్య, జిల్లా కార్యదర్శులు రాచర్ల సంతోష్, వైద్య శ్రీధర్, మహేందర్ గౌడ్, మంత్రి సురేఖ రామయ్య, ఠాకూర్ శైలేందర్ ఉదయశ్రీ, మండల అధ్యక్షులు, అమీరిశెట్టి రాజు కుమార్, కుర్రె చక్రవర్తి, రంగా శ్రీశైలం, సత్రం రమేష్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ కార్పొరేటర్లు కస్తూరి నాగరాజు, బోట్ల అనిత సత్యం , మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలం






**-అకాడమిక్ ప్రతిభా పురస్కారాల ప్రదానంలో డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకటరామిరెడ్డి**

ఆత్మకూర్, మార్చి 20:( తెలంగాణ పత్రిక):

విద్యార్థులు పాఠశాల దశ నుంచే క్రమశిక్షణ, విలువలు మరియు నైపుణ్యాలతో కూడిన విద్యను అభ్యసిస్తేనే వారి భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని డీసీసీ అధ్యక్షులు, సహకార సంఘాల చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా పాఠశాలలో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డు ప్రధాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. చదువుతో పాటు క్రీడలు, క్రమశిక్షణ కీలకం పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జాయిస్ అధ్యక్షతన జరిగిన సభలో ఇనగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువుతో పాటు క్రీడలు, క్రమశిక్షణ మరియు వ్యక్తిత్వ వికాసం ఎంతో ముఖ్యమని తెలిపారు. పాఠశాల దశ నుంచే విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి దానిని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా నాయకత్వ లక్షణాలు, సేవాభావం, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో దేశాభివృద్ధికి, సమాజ సేవకు విద్యార్థులు ముందుండాలని ఆకాంక్షించారు. నాణ్యమైన విద్య అందిస్తున్న పాఠశాలకు అభినందనలు గ్రామీణ ప్రాంతంలోనూ అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసే విధంగా పాఠశాల నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు.

**ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాలు**

ఈ సందర్భంగా విద్యా మరియు క్రీడా రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇనగాల వెంకటరామిరెడ్డి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు, మాజీ సర్పంచ్ నాగిల్లి సామెల్, వార్డు సభ్యులు బయ్య కుమారస్వామి, మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్ రమేష్, నాయకులు వడ్డేపల్లి ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఎన్జీవో మేనేజర్ కందూరి రాములు కు కృతజ్ఞతలు తెలిపిన గాంధీ నగర్ సర్పంచ్ నిర్మల వెంకన్న

మార్చి 20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామపంచాయతీ లో యునైటెడ్ వె ఆఫ్ హైదరాబాద్ ఎన్జీవో సహకారంతో గ్రామంలో 15 ఎల్ఈడి సోలార్ లైట్లు వీధులలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోత్, నిర్మల వెంకన్న మాట్లాడుతూ గాంధీనగర్ గ్రామ వీధుల్లో వెలుగులు నింపేలా సోలార్ ప్యానల్ తో కూడిన లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా కరెంటుతో పని లేకుండా గ్రామాల్లోని వీధి దీపాలు వెలగడానికి ఉపయోగపడుతున్నాయని ఇంతటి మంచి కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర మంత్రి సీతక్క కు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా ఈ కార్యక్రమం ఏర్పాటులో ముఖ్య పాత్ర పోషించిన యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ బ్రాంచ్ మేనేజర్ కందూరి రాములు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఎన్జీవో ములుగు కోఆర్డినేటర్ ల్యాగల రాజు, ఉపసర్పంచ్ వల్లపు మహేష్, కార్యదర్శి భారతి, వార్డు సభ్యులు, మాలోత్ శంకర్, కూరాకుల సురేష్, తేజావత్, హుని , లాకావత్, ఈర్య, రామావత్ సంధ్యా బిక్షపతి, భూక్య మంజుల రవి, లిక్కి కుమారస్వామి, గ్రామ పెద్దలు, భూక్య సుఖ్య, బానోత్ బాలు, బానోత్ లాలు, భూక్య శ్రీను, లావుడియా హరి, లావుడియా బాలు,లిక్కి మల్లయ్య, పచ్చిపాల శ్రీశైలం, మారబోయిన రవీందర్, పెద్ద బోయిన నరసయ్య






# రామన్నగూడెం భూ వివాదం

**-"అటవీ భూములు కావు"అంటున్న ఆదివాసులు...**

**-గెజిట్ నోటిఫికేషన్ బహిర్గతం చేయాలని డిమాండ్**

అశ్వారావుపేట , మార్చి 20, తెలంగాణ పత్రిక.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామంలో భూ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. గ్రామానికి చెందిన రెవిన్యూ సర్వే నెంబర్లు 30, 36, 39 పరిధిలోని భూములు అటవీ భూములు కావని అటవీ శాఖ అధికారులు ఇప్పటికే లిఖితపూర్వకంగా తెలియజేశారని భూ పోరాటం చేస్తున్న ఆదివాసీలు పేర్కొన్నారు. 2025 నవంబర్ 26న అటవీ క్షేత్రాధికారి, అశ్వారావుపేటతో పాటు అటవీ డివిజనల్ అధికారులు కూడా ఈ భూములు అటవీ పరిధిలోకి రావని స్పష్టం చేసినట్లు వారు తెలిపారు. అయితే, ఈ భూములను అటవీ భూములుగా ప్రచారం చేస్తున్నవారు ఉంటే, సంబంధిత గెజిట్ నోటిఫికేషన్‌ను బహిరంగంగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భూములపై జరుగుతున్న ఉద్యమం గురించి పూర్తి సమాచారం లేకుండా తప్పుడు ప్రచారం చేస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అటవీ శాఖ నుంచే గెజిట్ నోటిఫికేషన్ లేదని స్పష్టమైన సమాధానం వచ్చినప్పటికీ, కొందరు కావాలనే అపోహలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. అలాగే గతంలో రెవిన్యూ మరియు అటవీ శాఖల సంయుక్త సర్వే విషయంలో కూడా తప్పుడు ప్రచారం జరిగిందని తెలిపారు. జాయింట్ సర్వేను గ్రామ ఆదివాసులు అడ్డుకున్నారనే వార్తలు అసత్యమని, వాస్తవానికి సర్వేను అడ్డుకున్నది అటవీ శాఖేనని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన సర్వే శాఖ లేఖలు తమ వద్ద ఉన్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో రామన్నగూడెం భూ సమస్యపై స్పష్టత కోసం సంబంధిత అధికారులు తక్షణమే ముందుకు వచ్చి వాస్తవాలను వెల్లడించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## అశ్వారావుపేటలో ఎకో పార్క్ నిర్మాణానికి నిధుల కోరుతూ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే జారె

అశ్వరావుపేట ఆర్ సి , మార్చి 20, తెలంగాణ పత్రిక.



అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ఎకో పార్క్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రాష్ట్ర పర్యావరణ, అటవీ అభివృద్ధి, సాంకేతిక శాఖల మంత్రి కొండా సురేఖను హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, ఇటీవల మున్సిపాలిటీగా ఏర్పడిన అశ్వారావుపేటలో ప్రజలకు విహారానికి అనువైన ప్రదేశాలు అవసరమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు విశ్రాంతి కల్పించే విధంగా ఎకో పార్క్ నిర్మాణం ఎంతో అవసరమని వివరించారు. అశ్వారావుపేట ప్రాంతంలో ఎకో పార్క్ ఏర్పాటుతో పచ్చదనం పెరుగుతుందని, పట్టణ సౌందర్యం మెరుగుపడుతుందని, యువతకు మరియు కుటుంబాలకు మంచి వినోద వేదికగా మారుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు తగినన్ని నిధులు కేటాయించాలని మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం సమర్పించారు. మంత్రివర్యులు ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు.

**-ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 20




ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ముస్లిం సోదరులు ఈ పవిత్ర పండుగను కుటుంబ సభ్యులతో కలిసి అనందంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు చేసిన కఠిన ఉపవాస దీక్షలను ఈద్-ఉల్-ఫితర్ పండుగతో ముగిస్తారని అన్నారు.ఈ రంజాన్ పండుగ సందర్భంగా ప్రజలందరూ సోదర భావాన్ని కలిగియుండి సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని కోరారు.

# కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం



కామారెడ్డి, మార్చ్ 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో పార్టీ బలోపేతం చేసే దిశగా పని చేస్తామని డీసీసీ కమిటీలో నియామకమైన నాయకులు పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లాలో 84 మందితో డీసీసీ కమిటీ ప్రకటించిన విషయం తెలిసిందే. డీసీసీ ప్రధాన కార్యదర్శులుగా నిమ్మ విజయ్ కుమార్ రెడ్డి, జూలూరి సుధాకర్, డీసీసీ ఉపాధ్యక్షులుగా పంపరి లక్ష్మణ్, సబ్బని హరికృష్ణ నియామకమయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తమపై నమ్మకంతో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. డీసీసీ కమిటీలో అవకాశం కల్పించడంతో తమపై బాధ్యత మరింత పెరిగిందని, అందరినీ కలుపుకుని సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మామిండ్ల అంజయ్య, పంపరి శ్రీనివాస్, తాటి ప్రసాద్, జమీల్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ ప్రార్థనలకు ఈద్గా వద్ద ఏర్పాట్ల పనుల పరిశీలన

-రంజాన్ ప్రార్థనలకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దు
-మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ బాబు

కోదాడ, మార్చి 20(తెలంగాణ పత్రిక):



రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థన కోసం ఈద్గా వద్ద పూర్తి వసతులతో సిద్ధం చేస్తామని మున్సిపల్ చైర్పర్సన్ కుసుమ బాబు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సాలార్జంగ్ పేట ఈద్గా ప్రాంతంలో జరుగుతున్న పనులను చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లీశ్వరి, కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఈద్గా వద్ద శానిటేషన్, టెంట్, సౌండ్ సిస్టం, కార్పెట్లు, మంచినీటి సౌకర్యంతో పాటు అన్ని వసతులతో ఈద్గా వద్ద ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముందుగానే ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

-ప్రేమ,శాంతి,దానగుణానికి నిదర్శనం రంజాన్
-ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

తెలంగాణ పత్రిక ,సూర్యాపేట మార్చి 20



రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.మత సామరస్యానికి ప్రతీక రంజాన్ నెల రోజుల పాటు ఎంతో నిష్ఠతో ఉపవాస దీక్షలు చేస్తారని పేర్కొన్నారు. ఈనెల 21న జరిగే రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు. రంజాన్ పండుగను సూర్యాపేట నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా జరుపుకోవడం ఇక్కడి ప్రజల ఐకమత్యానికి ప్రతీక అన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉందని, పవిత్ర రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని, ముస్లింలందరూ రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు అత్యంత నిష్టతో అల్లాను ప్రార్థిస్తారని తెలిపారు. ఆత్మీయతకు మారుపేరైన రంజాన్ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు.సూర్యాపేట నియోజకవర్గ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# సైకిల్ స్టాండ్ అక్రమ వసూళ్లపై తెలంగాణ పత్రిక ఎఫెక్ట్

-అక్రమ పార్కింగ్ వసూళ్లపై కేసు నమోదు
-జాతర అనంతరం కూడా వసూళ్లు కొనసాగించడంతో 11 మందిపై చర్యలు
-గీసుకొండ సిఐ డి. విశ్వేశ్వర్

పరకాల /గీసుకొండ/ మార్చి తెలంగాణ పత్రిక






వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మాల గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా సైకిల్ స్టాండ్ (పార్కింగ్) పేరిట అక్రమంగా డబ్బులు వసూలు చేసిన ఘటనపై తెలంగాణ పత్రిక ప్రచురించిన కొమ్మాల జాతరలో సైకిల్ స్టాండ్ దందా అనే వార్త కథనంపై గీసుకొండ పోలీసులు స్పందించారు. ఈనేపథ్యంలో అక్రమంగా డబ్బులు వసూలు చేసిన 11 మందిపై కేసు నమోదు చేసినట్లు గీసుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్ తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శి రేమల్లి శంకర్రావు ఫిర్యాదు మేరకు ఈ చర్యలు చేపట్టారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం కొమ్మాల జాతర సందర్భంలో సైకిల్ స్టాండ్ నిర్వహణకు టెండర్ దేవులపల్లి అశోక్‌కు కేటాయించబడింది. ఈ టెండర్ గడువు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 17, 2026 వరకు మాత్రమే ఉండగా, గడువు ముగిసిన తర్వాత కూడా మార్చి 18న కొంతమంది వ్యక్తులు భక్తుల వాహనాలను అడ్డగించి బలవంతంగా పార్కింగ్ ఛార్జీలు వసూలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై దేవులపల్లి అశోక్ సహా పసునూరి అఖిల్ ,కుర్రి రమేష్,తగరపు అశోక్ ,ఎడ్ల రాజు,సాంబారీ శరత్,కొండం కుమారి,బాగాది నితిన్ ,మూడు రమేష్ ,మట్ట రమేష్,దునికి ప్రవీణ్ మొత్తం 11 మందిపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు. విచారణ అనంతరం సంబంధిత వ్యక్తులను అరెస్టు చేస్తామని వెల్లడించారు, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సి.ఐ డి. విశ్వేశ్వర్ హెచ్చరించారు.




# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా/ నర్సంపేట మార్చి 20 తెలంగాణ పత్రిక





వరంగల్ జిల్లాలోని నర్సంపేట మార్కెట్ యార్డ్‌లో తెలంగాణ మార్క్‌ఫెడ్ నర్సంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు పండించిన మొక్కజొన్నకు సరైన ధర లభించేలా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించడంతో పాటు తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. మొక్కజొన్నలో తేమ శాతం (మాయిశ్చర్) 14 శాతానికి మించకుండా ఉండాలని తెలిపారు. క్వింటాల్‌కు రూ. 2400 ధర ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని సూచించారు. రైతులకు సమయానికి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్‌లో తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు, షెడ్లు వంటి మౌలిక వసతులు కల్పించి రైతులకు అనుకూల వాతావరణం ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, డిసిఓ నీరజ, డిఎం మార్క్ ఫెడ్ రంజిత్ రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో మరోసారి బీసీలను మోసం చేసిన కాంగ్రెస్: ఎంపీ రవిచంద్ర

-60 శాతం పైన ఉన్న బీసీలకు 5% శాతం లోపు నిధులు కేటాయించడం విడ్డూరం

తెలంగాణ పత్రిక ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా విస్మరించిందని,బీసీలకు మరోసారి మోసం జరిగిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 3,24,234 కోట్ల భారీ బడ్జెట్ ను ప్రవేశపెట్టి జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు 5%నిధులు కూడా కేటాయించకపోవడం విచారకరమని ఎంపీ రవిచంద్ర తన ప్రకటనలో పేర్కొన్నారు.సమగ్ర సర్వే సందర్భంగా బీసీల జనాభాను 40లక్షలకు పైగా తగ్గించి చూపడమే కాక, కామారెడ్డిలో ఆర్భాటంగా ప్రకటించిన 42% రిజర్వేషన్లను అమలు చేయడంలో,ప్రతి ఏటా బడ్జెట్లో 20వేల కోట్ల చొప్పున కేటాయిస్తామన్న హామీని కాంగ్రెస్ సర్కార్ నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆయన మండిపడ్డారు.మంత్రిమండలిలో యాదవ, మున్నూరుకాపు, రజక, లంబాడీలకు స్థానం కల్పించకుండా, కార్పోరేషన్ ఛైర్మన్ల నియమాకాలలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఎంపీ రవిచంద్ర ఆవేదన వెలిబుచ్చారు.ఎన్నికల సమయంలో యువత ఓట్ల కోసం 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీనిచ్చి నెరవేర్చకపోవడంతో విద్యావంతులైన నిరుద్యోగ యువత తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు.వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న వారి ఫీజు బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడం, బడ్జెట్లో ఆ ప్రస్తావనే లేకపోవడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం గురించి భట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనకపోవడం విచారకరమన్నారు. మంత్రివర్గంలోకి వెంటనే ముగ్గురు బీసీలను తీసుకోవాలని, 42%రిజర్వేషన్ల అమలునకు పార్లమెంటులో బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుకు కాంగ్రెస్ అధిష్టానాన్ని ఒప్పించి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి పెంచాల్సిందిగా ఎంపీ వద్దిరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించుటకు ప్రయోగశాల ప్రారంభం

భిక్కనూరు మార్చి 20(తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)





మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి పెంపొందించుటకు ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ మరియు బ్యూటీ అండ్ వెల్నెస్ ల్యాబ్ లను మండల విద్యాధికారి రాజగంగారెడ్డి ఘనంగా ప్రారంభించారు, ల్యాబ్ ను సందర్శించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా ప్రయోగ నైపుణ్యాలపై దృష్టి సారించాలని అన్నారు, దినేషనల్ స్కిల్స్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్ ఆధ్వర్యంలో ఈవిద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ బ్యూటీ అండ్ వెల్నెస్ కోర్సులపై తరగతులతోపాటు ప్రాక్టికల్స్ శిక్షణ అందించబడుతుందని తెలిపారు, ఈకోర్సులు విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడతాయి తెలిపారు, పాఠశాలలో ఈ ల్యాబ్ ల ఏర్పాటు ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అందుబాటులోకి వచ్చిందని ఇది వారి భవిష్యత్తుకి బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు, విద్యార్థుల ఆసక్తిని పెంపొందించుటకు మరియు వారి ప్రతిభను వెలికి తీయడానికి ఈల్యాబ్ లు ఉపకరిస్తాయని అన్నారు, విద్యార్థులకు ఈ ల్యాబ్ ల ద్వారా ప్రాక్టికల్స్ తో పరిజ్ఞానాన్ని అందించడమే ప్రధాన లక్ష్యమని వారిని స్వయం ఉపాధి మరియు అవకాశాల వైపు దారి తీసేలా మార్గం నిర్దేశం చేశారు, ఈక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవాని , పి,ఆర్,టి,యు సంఘ నాయకులు శ్రీపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు తమ్మల రాజు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఉపాధి కూలీల సమస్యలు తీవ్రం

## పెండింగ్ కూలీలు వెంటనే చెల్లించాలని సిఐటియు డిమాండ్

తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 20

మండలంలో ఉపాధి కూలీలకు రావలసిన రెండు నెలల పెండింగ్ కూలి డబ్బులు ఇవ్వాలని, పని ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలని సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు కోరారు. శుక్రవారం జుమేదార్ బంజర్ ఉపాధి కూలీలు పని ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధి హామి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలతో మురహరి రఘు మాట్లాడుతూ అక్కడ పనిచేస్తున్న ఒక కూలీకి చేతి వేలుకు దెబ్బ తగిలిన ప్రాథమిక చికిత్స చేయటానికి మెడికల్ కిట్టు కూడా అందుబాటులో లేదని, కూలీలే మంచినీరు ఇండ్ల దగ్గర నుండి బాటిళ్లలో తెచ్చుకుంటున్నారని ఎండ పెరుగుతున్నప్పటికీ టెంట్ సౌకర్యం గాని త్రాగటానికి మంచినీటి సౌకర్యం అందుబాటులో లేవని అన్నారు. పై అధికారులు టార్గెట్లు పెట్టి ఫీల్డ్ అసిస్టెంట్ల చేత గ్రామాల్లో కూలీలను ఒప్పించి పనికి తీసుకువచ్చి పని చేయించినప్పటికీ వారం వారం కూలీ డబ్బులు రావలసింది రెండు నెలలు పూర్తయిన కూలి డబ్బులు చేతికి అందకపోవడంతో ఉపాధి హామీ పనికి రావడానికి కూలీలు సుముఖత చూపటం లేదని అన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విపిజి రాంజీ చట్టం పేదల నోటి కాడ ముద్దను లాగేసి ఉపాధామీ చట్టానికి నిధులు 90 శాతం నుండి 60 శాతానికి కుదించిందని అన్నారు. పేదలకు అన్యాయం చేసే విపిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని పని దినాలు 200 రోజులకు పెంచి ఎనిమిది వందల రూపాయల కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కవులూరి రామకృష్ణ వీరమయ్య నాగమణి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ఈ బడ్జెట్ 'మోసపూరిత బడ్జెబట్' అంకెల గారడీతో అన్ని వర్గాల ప్రజలను నిరాశ పరిచిన బడ్జెట్

బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్.

తెలంగాణ పత్రిక దమ్మపేట మండల ప్రతినిధి మార్చి 20

మోసపూరిత గ్యారంటీలు,దొంగ హామీలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక 3వ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాలోని అన్ని వర్గాల ప్రజలను నిరాశపర్చిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ పత్రిక ప్రకటనలో విమర్శించినారు. సభలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మరియు హామీలను,వాగ్దానాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు,కళ్యాణలక్ష్మి పథకం ద్వారా తులం బంగారం,రెండు లక్షల ఉద్యోగాలు,మహా లక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఇస్తానన్న 2500రూపాయలు ఇలా చెప్పిన ఎన్నో హామీలు ఏమయ్యాయని ప్రశ్నిస్తూ, "బడ్జెట్ ఒక మోసం" అని ఆరోపించారు.బీసీ సంక్షేమానికి కేటాయించిన రూ.20,000 కోట్ల నిధులపై స్పష్టత లేదని,బీసీల హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ద్వారా తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టారని,కేవలం వాళ్ళు స్కాములు చేయడానికి ఏర్పాట్లు చేసుకున్నారే తప్ప ప్రజలకు మేలు చేసే ఆలోచన లేదు అన్నారు,గత బడ్జెట్లో నిధులు కేటాయించి,ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయని పథకాలకు ఈ బడ్జెట్లో మళ్లీ నిధులు కేటాయిస్తే ప్రజలు ఎలా నమ్ముతారన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి గత బడ్జెట్లో రూ.6 వేల కోట్లు కేటాయించి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి కూడా గత రెండు బడ్జెట్లలో నిధులు కేటాయించి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని అన్నారు. ఇప్పుడు ఈ బడ్జెట్లో మళ్లీ ఆ పథకాలకు నిధులు కేటాయించి ప్రజలకు అంకెల గారడీ చూపించారు,బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బ్రేక్ ఫాస్ట్ పథకం ఆపేసి, ఇప్పుడు మళ్లీ ఏదో కొత్తగా వాళ్లే తెచ్చినట్లు చెప్పుకోవడం




సిగ్గుచేటు,మొత్తానికి ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను నిరాశ పరిచిన బడ్జెట్, దగాకోరు బడ్జెట్, పేదలను వంచించిన బడ్జెట్,ఆరు గ్యారంటీలను పాతరేసిన బడ్జెట్ అనీ దొడ్డా రమేష్ ఆరోపించారు.క్లుప్తంగా చెప్పాలంటే, ఎన్నికల హామీలను నెరవేర్చని బడ్జెట్‌గా,నిరుద్యోగులు, రైతులు,పేదలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉందని తీవ్ర స్థాయిలో విమర్శించారు.

# అర్హులైన ముస్లిం కుటుంబాలకు రేషన్ కిట్ల పంపిణీ

సిద్దిపేట ఫౌండేషన్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 20

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో సిద్దిపేట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని పేద అర్హులైన కుటుంబాలకు రేషన్ కిట్ల పంపిణీ శుక్రవారం రోజున నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుమారు 100 కుటుంబాలకు రేషన్ ఇట్లు అందజేశారు. ఈ కార్యక్రమం స్థానిక ముస్లిం ఫంక్షన్ హాల్‌లో ఫౌండేషన్ కన్వీనర్ మహమ్మద్ లాయిక్ ముహియుద్దీన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ మహబూబ్ అలీ, మాజీ వక్ఫ్ బోర్డు జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ అస్లమ్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు సయ్యద్ జుబేర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీదుద్దీన్ ఖాలిద్, జామియా మస్జిద్ మాజీ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అసఫ్ అలీ సాదత్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ లాయిక్ ముహియుద్దీన్ మాట్లాడుతూ, సిద్దిపేట్ ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలుగా రమజాన్ నెలలో సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ పేదలకు సహాయం చేస్తోందన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు సహాయం చేయడం వారి ముఖాల్లో ఆనందం తీసుకురావడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఫౌండేషన్ స్థాపకుడు సాదత్ నజీర్‌కు ప్రార్థనలు చేయాలని ఆయన అర్హులైన వారికి విజ్ఞప్తి చేశారు. ఆయన ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు ఈ సందర్భంగా స్థానిక ప్రజలు సిద్దిపేట్ ఫౌండేషన్ సేవలను ప్రశంసిస్తూ, ముఖ్యంగా స్థాపకుడు సాదత్ నజీర్ మరియు బాధ్యత వహిస్తున్న మహమ్మద్ అజీమ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు కార్యక్రమం ముగింపులో అర్హులైన వారికి గౌరవప్రదంగా రేషన్ కిట్లు పంపిణీ చేయబడగా, లబ్ధిదారులు ఆనందంతో కృతజ్ఞతలు వ్యక్తం చేశారు కార్యక్రమ నిర్వహణలో మహమ్మద్ షుఐబ్ వసీం, నియాజ్ అల్ ముస్తఫా, షెహ్‌బాజ్ షారిఫ్ తదితరులు కీలక పాత్ర పోషించారు







## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

పెండింగ్ లో ఉన్న వేత్తనాలను తక్షణమే విడుదల చెయ్యాలి

తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన ఆశా వర్కర్లు

వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 20 (తెలంగాణ పత్రిక):

ఆశ వర్కర్లు పెండింగ్ బిళ్ళను వెంటనే విడుదల చేయాలంటూ శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ శ్రీనివాస్ చారి కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడారు. ఆశా వర్కర్లకు చెల్లించవలసిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని అన్నారు. పని భారం తగ్గించాలన్నారు. సబ్ సెంటర్లో పనులు నిర్వహిస్తూ గర్భిణీలను ఆరోగ్య పరీక్షలకు ప్రైమరీ సెంటర్ కు తీసుకువెళ్లడం తిరిగి ఇంటికి తీసుకురావడం నెలకొకసారి సిహెచ్సి ఆసుపత్రికి తీసుకపోవడం జాగ్రత్తగా ఇంటికి తీసుకురావడం జరుగుతుందన్నారు. వీటితో పాటు రికార్డులను గ్రామంలో ఉన్న మలేరియా, బీపీ, షుగర్, పారిశుధ్యం పట్ల భాగస్వామ్యం చేసి పని భారం పెంచి నడ్డి విరుస్తున్నారని అన్నారు. శ్రమకు తగ్గ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశ వర్కర్లకు 18000 చేస్తానని హామీ ఇచ్చి నేటి వరకు కూడా నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పనికి తగ్గ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆశా వర్కర్లకు ప్రసూతి సెలవులను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో లత శోభ యాదమ్మ కుమారి మంజుల విరోధ మాధవి కళావతి తదితరులు పాల్గొన్నారు.



## పిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి ని పరామర్శించిన. బండి చిన్న కోటయ్య

కోదాడ, మార్చి 20 (తెలంగాణ పత్రిక):

ఇటీవల మోకాలు ఆపరేషన్ చేయించుకున్న పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి వారి నివాసం నందు శుక్రవారం కోదాడ మండలం గణపవరం గ్రామ 9వ వార్డు మెంబర్ ఉత్తమ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండి చిన్న కోటయ్య, మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు తదితరులు కలిసి పరామర్శించారు.



## మేడపల్లిలో ఉచిత మెగా ఆరోగ్యశిబిరం

నల్లబెల్లి మార్చి 20 తెలంగాణ పత్రిక

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నల్లబెల్లి మండలం మేడిపల్లి గ్రామం పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరపున ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగినది నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన వివిధ విభాగాల స్పెషలిస్టు వైద్యులు ఈ శిబిరానికి హాజరై గ్రామస్తులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు ఓ పి యూనిట్ 233 రక్త పరీక్షలు 92 రోగుల ఆరోగ్య స్థితులను పరిశీలించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పి హెచ్ సి ఎండీ డాక్టర్ జ్యోతి, సి ఏ ఎస్ స్పెషల్ డాక్టర్ శివాని, శ్రీలక్ష్మి, స్వాతి, అక్షిత, వంశీకృష్ణ, శంకర్, లీల, వసంత, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.




## రంజాన్ తోపాను అందజేసిన సర్పంచ్ పాలకి సురేష్

కోదాడ, మార్చి 20(తెలంగాణ పత్రిక):

మండల పరిధిలోని దోరకుంట గ్రామంలో మసీదు నందు రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు అందిస్తున్న రంజాన్ తొఫాను ముస్లిం కుటుంబాలకు సర్పంచ్ పాలకి సురేష్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముస్లిం సోదరీ సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ కుటుంబాలకు అండగా ఉంటుందని అన్నారు. రంజాన్ పర్వదినాన్ని ముస్లింలంతా ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు మెంబెర్స్ అమీనా, ఖయ్యూం, పాలడుగు జాన్, కాంగ్రెస్ నాయకులు పత్తిపాక వెంకటేశ్వర్లు, జక్కుల నరసింహారావు, పత్తిపాక రాంబాబు, ఒగ్గు నాగేంద్రబాబు, సుంకర మల్లేశ్వరరావు, షేక్ అహ్మద్, డ్రైవర్ జబ్బర్, ఇమాం, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.



## మెయిన్ రోడ్డు పై ఫ్లెక్సీలు నిషేధం

చండూరు తెలంగాణ పత్రిక మార్చ్ 20

చండూరు: మున్సిపాలిటీలోని మెయిన్ రోడ్డు డివైడర్ కు రెండువైపులా మరియు డివైడర్ మధ్యలో ఎటువంటి ఫ్లెక్సీలను పెట్టకూడదని మున్సిపాలిటీ పాలకవర్గం నిర్ణయం తీసుకుంది. మెయిన్ రోడ్డు వెంట, డివైడర్ పైన, యు టర్నింగ్ లలో, రోడ్డు మలుపులలో ఫ్లెక్సీలు పెట్టడం వల్ల యాక్సిడెంట్లు అవుతున్నాయని మున్సిపాలిటీ పాలకవర్గానికి ప్రజలు ఫిర్యాదు చేయడం వలన మున్సిపాలిటీ పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకున్నది . మెయిన్ రోడ్డు వెంట వున్న డ్రైనేజీ బయటి భాగంలో మాత్రమే ఫ్లెక్సీలు పెట్టుకోవాలని, మెయిన్ రోడ్ లో మరియు డివైడర్లలో ఎటువంటి ఫ్లెక్సీలు పెట్టరాదని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసుల, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కమిషనర్ ఎల్ మల్లేశం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఫ్లెక్సీలు పెట్టినట్లయితే ఫ్లెక్సీ షాప్ ల యాజమాన్యాలపై, ఫ్లెక్సీలు చేయించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్ర శేఖర్, బుషిపాక వాసు, సామ సుజాత యాదిరెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాస్, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మా వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.




## రంజాన్ తోఫా ల పంపిణీ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 20:(తెలంగాణ పత్రిక):-

పవిత్ర రంజాన్ పండుగ పురస్కరించుకొని తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ముస్లిం మైనారిటీ సోదరులకు అందిస్తున్న రంజాన్ తోఫా కానుకలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్స్, మైనారిటీ నాయకులు, మత పెద్దలు సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సోదరులు, కుటుంబ సభ్యులు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మైనార్టీ సోదరులు నెలరోజులపాటు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలతో చేపడుతారని రంజాన్ పండుగ భక్తి భావనకు నిదర్శనమని పండగ శాంతియుత వాతావరణం లో ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరీ సోదరీమణులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా హనుమన్న గారి నరేందర్ రెడ్డి ఎన్నిక

వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 20 (తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడిగా వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హనుమన్న గారి నరేందర్ రెడ్డి శుక్రవారం ఎన్నిక కావడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన హనుమన్న గారి నరేందర్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేసిన నాకు నాపై నమ్మకంతో ఇచ్చిన ఉపాధ్యక్ష పదవికి న్యాయం చేస్తానని అన్నారు. రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా అధ్యక్షులు అంజనేయులు గౌడ్ నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి నా తోటి మిత్రులు పార్టీ శ్రేణులు నాకు ఉపాధ్యక్ష పదవి రావడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. నాపై పెట్టిన పార్టీ పదవికి అంకిత భావంతో అభివృద్ధికి పల్లెల నుంచి పట్నం వరకు కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేస్తూ ఎల్లవేళలా ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండి ఛాయాశక్తుల కృషి చేస్తానని అన్నారు.



## మెదక్ జిల్లాలో జూదంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల ఉక్కుపాదం

-నలుగురు అరెస్ట్ ఇద్దరు పరారీలో
-రూ.4,750 నగదు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం
- ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్

వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 20 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా చిల్పిచేడ్ మండలం సిలంపల్లి గ్రామ శివారులోని డంప్‌యార్డు సమీపంలో అక్రమంగా జూదం ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించి నలుగురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ బృందం సంఘటనా స్థలానికి చేరుకుని జూదం ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో వెంకటాపురం లక్ష్మణ్, జుకంటి లోకయ్య, మన్నె ప్రసాద్, యల్లయ్యగారి భూమ్ రెడ్డి ఉన్నారు. ఈ ఘటనలో రాకేష్, పెద్దొల్ల సుధాకర్ రెడ్డి పరారీలో ఉండగా, సంఘటనా స్థలం నుండి రూ.4,750 నగదు మరియు 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు చిల్పిచేడ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. జిల్లాలో ఎక్కడైనా జూద కార్యకలాపాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.



## రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన మొహమ్మద్ అజామ్ అలీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి మార్చ్ 20

పవిత్రమైన ఉపవాస దీక్షలతో దైవభక్తితో సాగే ఈ మాసం నెల రోజులపాటు పూర్తి చేసుకున్న సందర్భంగా సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం మరియు సామరస్యాన్ని పెంపొందించాలని కోరుకుందాం ఈ పండుగ మీ జీవితాల్లో సంతోషం మరియు ఆయురారోగ్యాలను నింపాలని, ముఖ్యంగా హైదరాబాద్ సంస్కృతిలో భాగమైన గంగా-జమునా తెహజీబ్ (మత సామరస్యం) వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఈద్ ముబారక్ రంజాన్ పండుగ ప్రత్యేకతలు పవిత్ర మాసం: నెలవంక కనిపించడంతో రంజాన్ మాసం ముగిసి, ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలు జరుపుకుంటారు. ఆధ్యాత్మికత ముస్లిం సోదరులు పవిత్ర ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలతో ఈ మాసాన్ని ఆచరిస్తారు. గంగా-జమునా తెహజీబ్ తెలంగాణలో రంజాన్ పండుగ భక్తిశ్రద్ధలతో లౌకికవాదానికి నిదర్శనంగా జరుగుతుంది.



## పిడుగుపాటుకు ఎద్దు మృతి

ఇల్లంతకుంట మార్చి 20 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని గాలిపెల్లి గ్రామానికి చెందిన రైతు కేశవేణి ఎల్లయ్యకు చెందిన ఎద్దు పిడుగుపాటుకు ఎద్దు మృతి చెందిన ఘటన శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. అనుమానాస్పదంగా మృతిచెందినట్లు స్థానిక రైతులు తెలిపారు. పిడుగుపాటుతోనే మృతి చెందినట్లు వారు భావిస్తున్నారు. గతంలో ఇదే రైతుకు చెందిన మరో ఎద్దు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది, వరుసగా పశువులు మృతి చెందడంతో రైతు ఎల్లయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వం, నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నాడు.



# రోడ్డుకి ఇరువైపుల పిచ్చి మొక్కల తొలగింపు

-పరిసరాల పరిశుభ్రతకు ప్రజలందరూ సహకరించాలి - పంచాయతీ పాలక వర్గం

తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 20)

దమ్మపేట ప్రధాన రహదారి మందలపల్లి పాల్వంచ రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను డోజర్ సహాయంతో తొలగించే కార్యక్రమాన్ని దమ్మపేట పంచాయతి పాలకవర్గ సభ్యులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతి కార్యదర్శి అనంత కుమార్ మాట్లాడుతూ రోడ్లపై వాహన రాకపోకలకు ఆటంకం కలగడమే కాకుండా, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి అని పిర్యాదులు అందడంతో పాటు, ఉదయం, సాయంత్రం వేళ వాకింగ్ చేసే ప్రజల భద్రతను మెరుగుపరచడానికి, ప్రమాదాలను నివారించే ఉద్దేశ్యంతో కార్యక్రమం చేపట్టాము అన్నారు. రోడ్డు ప్రక్కన గల వ్యాపార నిర్వాహకులకు రోడ్డు ప్రక్కన చెత్త, గాజు సీసాలు, ప్లాస్టిక్ బాటిల్స్ వేయకుండా చర్యలు తీసుకోవాలని అని తెలియజేశారు. తదనంతరం శివాలయం పేరంటాల చెరువు మధ్య గల రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్ల కంపలు, పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమము నిర్వహించారు. ఎం.పి.పి.ఎస్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని, గాంధీ బొమ్మ సెంటర్లో పారిశుధ్య పనులను, ఇసుక తోడుతున్న మోటార్ గల మార్కెట్ యార్డు మంచి నీటి ట్యాంకును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, దాసరోజు సరిత రామారావు, బద్దె వెంకటలీల రాంబాబు, పూనెం పోలమ్మ మరియు గ్రామస్తులు చిన్నంశెట్టి యుగంధర్, రొయ్యల సతీష్ కుమార్, ధర్మసోతు నరేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పైన వరంగల్ ఉమ్మడి జిల్లా నేత

-నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కామెంట్స్..

నర్సంపేట మార్చి 20 తెలంగాణ పత్రిక

వాస్తవ పరిస్థితులకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ ఈ సంవత్సరం బడ్జెట్ ప్రవేశపెట్టింది..భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ చిత్తశుద్ధిలేని పచ్చి అబద్ధాల కూర్పుగా భావించవచ్చు..రాజీవ్ యువవికాసం పేరుతో రాష్ట్ర నిరుద్యోగ యువతను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని బడ్జెట్లో ప్రస్తావిస్తున్నారు తప్ప అమలు చేయడం లేదు,వ్యవసాయ కూలీలకు ఒక్క రూపాయి బడ్జెట్ ద్వారా ఇవ్వడం లేదు..గత రెండు బడ్జెట్లలో ప్రవేశపెట్టిన అంశాలనే మళ్లీ ప్రస్తావించారు తప్ప ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు..ఉమ్మడి వరంగల్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులైన దేవాదుల కు ఈ బడ్జెట్ లో కేటాయింపులు లేవు వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం లేని బడ్జెట్ ఇది రైతులను, వ్యవసాయ కూలీలను, కార్మికులను ఈ బడ్జెట్లో మోసం చేశారు. సన్న వడ్లకు బోనస్ ప్రస్తావన లేదు.ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధినీ ఈ బడ్జెట్ నిరాశపరిచింది, ఏ ఒక్క హామీలు కూడా సంపూర్ణంగా నిధులు కేటాయించలేదు,ఉమ్మడి జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలు ,మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ బడ్జెట్ పైన ఆత్మ పరిశీలన చేసుకోవాలి .



## జాతీయ ఇన్ స్పైర్ అవార్డుకు ఎక్స్ లెంట్ హై స్కూల్ విద్యార్థిని ఎంపిక

తెలంగాణపత్రిక,పినపాక నియోజకవర్గప్రతినిధి,మార్చ్ 20.

విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో ముందు వరుసలో నిలుస్తున్న ఎక్సలెంట్ భాషా హై స్కూల్ బుధవారం నవోదయ ఎంట్రెన్స్ టెస్ట్ లో 17 ర్యాంక్ ఒక విద్యార్థిని సాధించగా, జాతీయ ఇన్ స్పైర్ అవార్డుకు మరో విద్యార్థిని ఎంపిక అవటం జరిగింది. పినపాక మండలం,బయ్యారం క్రాస్ రోడ్ నందు గల ఎక్స్ లెంట్ భాష హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న జి. గీతిక రూపొందించిన "కొండ ప్రాంతాలలో సురక్షిత ప్రయాణం"(సేఫ్ జర్నీ ఎట్ ఘాట్ రోడ్డు) అను వినూత్న ఆలోచనకు గాను జాతీయ స్థాయిలో ఇన్స్ పైర్ అవార్డు బి మనక్,2026 కు ఎంపికైనట్లు ఎక్స్ లెంట్ విద్యాసంస్థల (ఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్) చైర్మన్ యూసఫ్ షరీఫ్ తెలిపారు. జాతీయ స్థాయిలో ఎంపికైనందుకు విద్యార్థినిని పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులలో సైన్స్, పరిశోధన మరియు ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి భారత ప్రభుత్వం ఇన్స్ పైర్ అవార్డుబిమనక్ అనే బృహత్తర కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని అన్నారు.జాతీయ స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఆలోచనల రూపకల్పనకు కేంద్ర ప్రభుత్వం రూ.10,000 ల నగదు పురస్కారం ఇవ్వడంతో పాటు జిల్లా, రాష్ట్ర మరియు జాతీయస్థాయి సైన్స్ ప్రదర్శనలలో పాల్గొనే అవకాశం కల్పిస్తుందని అన్నారు.ప్రతి సంవత్సరం ఇన్స్ పైర్ అవార్డు బి మనక్ కు ఎక్స్ లెంట్ విద్యా సంస్థల , విద్యార్థినిబి విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎక్సలెంట్ భాషా హై స్కూల్ యాజమాన్యానికి తల్లిదండ్రులు,మండల ప్రజలు అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయి ఈ కార్యక్రమంలో ఎక్స్ లెంట్ విద్యాసంస్థల డైరెక్టర్లు ఖాదర్ షరీఫ్, యాకూబ్ షరీఫ్,ముక్కు నరసారెడ్డి బండారు నరేంద్ర, ప్రిన్సిపల్ అంకం సురేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## 324234 కోట్లు తో తెలంగాణ రాష్ట్ర 2026-27 బడ్జెట్

-గత సంవత్సరం బడ్జెట్ కంటే 19 269 కోట్ల అధికం.6.3 శాతం పెరుగుదల
-గత బడ్జెట్ కంటే నిధులు కేటాయింపు ఏ రంగానికి తగ్గించలేదు
-సామాజిక ఆర్థిక విశ్లేషకులు కోదాడ బడుగుల సైదులు
-సంక్షేమ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, సమతుల్య కేటాయింపు.

కోదాడ, మార్చి20(తెలంగాణ పత్రిక):

విద్యారంగానికి కొద్ది మేరకు నిధులు పెరిగాయి, 8.22% నిధులు కేటాయింపు జరిగింది. 26674 కోట్లు. కనీసం 10% కూడా కేటాయించ లేదు. నాణ్యమైన విద్య అందించడానికి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అనేక కొత్త పథకాలను ప్రవేశ పెట్టడం ఆహ్వానించదగ్గ విషయాలు. బడ్జెట్లో విద్యార్థుల కోసం కొత్త పథకాలు, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, ఫ్రీ ప్రైమరీస్కూల్స్, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, సీఎం ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం ఫ్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు బ్రేక్ ఫాస్ట్ పథకం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం, దివ్యాంగుల విద్యార్థులకు వాహనాలు, ఉద్యోగులు పెన్షనర్లకు డిజిటల్ ఆరోగ్య కార్డులు, కొత్త పథకాలు బడ్జెట్లో ప్రవేశ పెట్టడం ఆహ్వానించదగ్గ విషయాలు. కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలు 6 గ్యారెంటీలకు ప్రాధాన్యత కల్పించి , బడ్జెట్లో 50,713 కోట్లు కేటాయించారు. బడ్జెట్ మొత్తం మీద వ్యవసాయం సాగునీరు రైతులు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధికి కలిపి 97484 కోట్లు కేటాయించారు. 5 కొత్త పథకాలు ప్రయోజనకరమైనవి.



## రాష్ట్ర బడ్జెట్లో మరోసారి బీసీలకు అన్యాయం

-బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి మార్చి20( తెలంగాణ పత్రిక):-

బడ్జెట్లో బీసీలకు అన్యాయం చేశారని రూ.3.24 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో బీసీ లకు కేవలం రూ.12,511 కోట్ల రూపాయలేనా అని వ్యాఖ్యానించారు. బీసీలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు కేటాయిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నేడు రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పి బీసీలకు అన్యాయం చేసిందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.3.24 లక్షల కోట్ల బడ్జెట్లో బీసీలకు కేవలం రూ.12,511 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు.జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు కేవలం ఇంత తక్కువ బడ్జెట్ ఏ మూలకు సరిపోతుందని లింగంగౌడ్ ప్రశ్నించారు. బీసీ సబ్ ప్లాన్,బీసీ కార్పొరేషన్ల ఊసే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ ను సవరించైనా బీసీలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి విజ్ఞప్తి చేశారు.



# బోయిన్‌పల్లి మండలంలో ఉపాధి స్థితిగతులపై 'లేబర్ ఫోర్స్ సర్వే'





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 20, తెలంగాణ పత్రిక

జాతీయ గణాంక శాఖ ఆదేశాల మేరకు 2026 సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై నిర్వహిస్తున్న 'పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే'ను కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. మండలంలోని స్తంభంపల్లి, గుండెనపల్లె గ్రామాల్లో శుక్రవారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరించారు. ఎంపిక చేసిన కుటుంబాల విద్య, వృత్తి, స్వయం ఉపాధి మరియు కూలీ వివరాలను ప్రత్యేక ట్యాబ్‌ల ద్వారా నమోదు చేస్తున్నారు. ఎంపికైన కుటుంబాలను మూడు నెలల పాటు నెలకు ఒకసారి సర్వే చేసి, వారి పని గంటలు మరియు వేతన వివరాలను సేకరిస్తారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు మరియు ఇతర గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# అయిజ ప్రభుత్వ ధవఖాన ను,కస్తూర్బా పాఠశాలను

## ఆగ్రో రైతు సేవ కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్







జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణపత్రిక)

జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐజ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా పాఠశాలను , ప్రభుత్వ దావకాన ను, హెచ్పిగ్యాస్ ఏజెన్సీ నీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, వసతి గదుల పరిస్థితిని కలెక్టర్ సమీక్షించారు. తరగతి గదులను సందర్శించి బోధన విధానం, విద్యార్థుల హాజరు, శిక్షణ ప్రమాణాలపై అధ్యాపకులతో చర్చించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. హాస్టల్‌లో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎక్కడైనా లోపాలు ఉన్నట్లయితే వెంటనే సరిదిద్దాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి వసతి సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు.

# గంగిరెద్దుల కాలనీని దత్తత తీసుకున్న

## బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 20, తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన గంగిరెద్దుల కాలనీని దత్తత తీసుకున్నారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మార్గదర్శకత్వంలో ఈ కాలనీని 'చైల్డ్ ఫ్రెండ్లీ కాలనీ'గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కాలనీలోని ప్రతి బిడ్డకు మెరుగైన విద్య, ఆరోగ్యం మరియు రక్షణ కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా బాల్య వివాహాలు, బాల కార్మికత్వం మరియు భిక్షాటన నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీని బలోపేతం చేసి, పిల్లల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. పిల్లల విద్యా స్థితిగతులు మరియు ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం రుద్రంగి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పౌష్టికాహారం, శిశు సంరక్షణ సేవలపై సమీక్ష నిర్వహించారు. మానలా ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించి, మౌలిక వసతులు మరియు తాగునీటి సౌకర్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రుద్రంగి కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థుల భోజన వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సనుగుల గ్రామ సర్పంచ్ బి. లావణ్య, ఉపసర్పంచ్ ఎస్. స్వామి, జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీరాజం, ఎంపీడీవో రాధా, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కవిత, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, కె. ముఖేష్, కేజీబీవీ ఎస్.ఓ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

-జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ కు పితృవియోగం

-టీజీఎస్ఆర్టిసి ఎంప్లాయిస్ విక్టిన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ దుగ్గు రాజేందర్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ను పరమార్శించిన టిజీఎస్ ఆర్టీసీ ఎంప్లాయీస్ విక్టిమ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట జనరల్ సెక్రటరీ దుగ్గు రాజేందర్. గూడూరు మండలం మచ్చర్ల శివారు తార్య తండాలో, శుక్రవారం రోజున జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను టీజీఎస్ఆర్టీసీ ఎంప్లాయీస్ విక్టిమ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట సెక్రటరీ దుగ్గు రాజేందర్, సిరిసిల్ల మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గుగులోత్ హథీరాం నాయక్ లు పరమార్శించారు. హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చ నాయక్ ఇటీవల మృతి చెందగా, అతని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ టీజీఎస్ ఆర్టీసీ గుగులోత్ కమల, విక్టిమ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు లింగాల కిరణ్ కుమార్, స్టాలిన్, జమాల్, పర్వతాలు, పాల్గొని లచ్చ నాయక్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# శివశక్తి పీఠం శివ సాంబరాజు గురూజీ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం



నర్సంపేట మార్చి తెలంగాణ పత్రిక

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వరంగల్ జిల్లా నల్లవెల్లి మండలం మేడపల్లి గ్రామానికి చెందిన. శ్రీ శివశక్తి పీఠం చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చెప్పడం జరిగింది..శ్రీ శివ సాంబరాజు గురూజీ శ్రీ పరాభ నామ సంవత్సర చైత్రమాస వసంత రుతువు ఉత్తరాయణం శ్రీ పరాభ నామ సంవత్సరం నవ నాయకుల ఫలితాలను గురూజీ చెప్పడం జరిగింది. ఈ పరాభనామ సంవత్సరంలో రాజు గురువు , మంత్రి కుజుడు, సైన్యాధిపతి చంద్రుడు, సామాధిపతి శుక్రుడు, ధాన్యాధిపతి బుధుడు , అగ్రరాధిపతి చంద్రుడు, మేఘాధిపతి చంద్రుడు, రాసాధిపతి సూర్యుడు , నీ రాశాధిపతి గురుడు. నవ నాయకుల రాశాధిపతులపరంగా ఈ సంవత్సరం వర్షాలు బాగా కురుస్తాయి మట్టి నల్లరేగడి వంటి భూముల్లో ఎర్ర పంటలు ఎక్కువగా పండుతాయి రైతులు అధికంగా పంటలు పండించి మంచి ఫలితాలను పొందుతారు. వర్షాలు విస్తారంగా కురిసే అవకాశముంది. చిరుధాన్యాలు అపరాలు అధికంగా పండుతాయిని. తెలిపారు.

# జోగులాంబ న్యూరో & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణపత్రిక)20/03/26

జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ జోగులాంబ న్యూరో & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్. ప్రారంభోత్సవ కార్యక్రమం పాల్గొన్న ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ డాక్టర్ ఉదయ్ భాస్కర్ సాదర ఆహ్వానం మేరకు ఈ శుభకార్యక్రమంలో ఐజ మున్సిపల్ చైర్మన్ శ్రీ సీఎం సురేష్ మరియు వారి మిత్రబృందం పాల్గొని, హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐజ పట్టణంలోని ముఖ్య నాయకులు, ప్రముఖులు మరియు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గద్వాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

## నూతన సాంకేతిక పరిజ్ఞానం కోసం రైతులు సిద్దిపేటకు

నర్సంపేట/దుగ్గొండి/ మార్చి 20 తెలంగాణ పత్రిక



ప్రజా పాలన 99 రోజుల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజు ఉదయం ఏడు గంటలకు, దుగ్గొండి మండల కేంద్రం నుండి 51 మంది వ్యవసాయ అనుబంధ శాఖలకు చెందిన రైతులు, ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి బస్సులో, “రైతు మహోత్సవం” గ్రామం: నర్మెట్ట, మండలం: నంగునూరు, జిల్లా: సిద్దిపేట కు బయలుదేరి వెళ్లారు. అక్కడ రాష్ట్రస్థాయిలో “రైతులు శాస్త్రవేత్తలతో ముఖాముఖి” కార్యక్రమంలో భాగంగా, వ్యవసాయ ఇతర అనుబంధ శాఖలకు సంబంధించిన శాస్త్రవేత్తలు ఆయా శాఖలకు సంబంధించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు వివరిస్తారు. అలాగే అక్కడ వ్యవసాయ ఇతర అనుబంధ శాఖలకు సంబంధించిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన,150 స్టాళ్లు ఏర్పాటు చేసి ఉన్నవి. వాటిని తిలకించి రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానం తెలుసుకుంటారు. అని వ్యవసాయ అధికారి దుగ్గొండి గాజుల శ్యామ్ తెలిపారు

## నిజాంసాగర్ ఏకో టూరిజం ప్రాజెక్టు పనులను పరిశీలించిన కలెక్టర్

కామారెడ్డి, మార్చ్ 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డిజిల్లా నిజాంసాగర్ వద్ద అభివృద్ధి చెందుతున్న ఎకో-టూరిజం ప్రాజెక్టు పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం పరిశీలించారు. ప్రాజెక్టులో భాగంగా నిర్మాణంలో ఉన్న డీలక్స్ కాటేజీలు, సూట్ కాటేజీలు, స్పా & యోగా సెంటర్, మెయింటెనెన్స్ బ్లాక్ , రెస్టారెంట్ బ్లాక్ పనులను వేగవంతం చేసి రాబోయే వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అదనంగా, ప్రాజెక్టుకు సంబంధించిన ఎంట్రీ ఆర్చ్ కోసం తగిన స్థలాన్ని త్వరితగతిన ఖరారు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో (టూరిజం), కాంట్రాక్టర్లు, ఎమ్మార్వో, ఎంపీడీవో, నీటిపారుదల శాఖ అధికారులు , స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కళాశాల, పాఠశాలల పరిధిలో పొగాకు ఉత్పత్తులు విక్రయించవద్దు

-దేవరుప్పుల ఎస్సై ఊర సృజన్ కుమార్

దేవరుప్పుల, మార్చి 20, (తెలంగాణ పత్రిక):



కళాశాల, పాఠశాలల సమీపంలో పాన్ షాపులను నిర్వహిస్తూ పొగాకు ఉత్పత్తులను విక్రయించవద్దని దేవరుప్పుల ఎస్సై ఊర సృజన్ కుమార్ తెలిపారు. వరంగల్ సిపీ ఆదేశాల మేరకు ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడుతూ సిగరెట్, గుట్కా, ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా శుక్రవారం కోల్కొండ గ్రామంలో పాఠశాల ఆవరణలో పాన్ షాప్ నడుపుతున్న రాజశేఖర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఆయన వెల్లడించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల సమీపంలోని పాన్ షాపుల తో పాటు, ఇతర కిరాణా షాపుల్లో కూడా విద్యార్థులకు, మైనర్లకు పొగాకు ఉత్పత్తులను విక్రయించవద్దన్నారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు.

## బిసిలను మోసం చేసిన బడ్జెట్

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం బీసీల గొంతు కోసిందని.. వారిని మోసం చేసిందని,ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీలకు కేటాయించాల్సిన రూ.20 వేల కోట్ల బడ్జెట్ ఎటు పోయిందని ప్రశ్నించారు. తులం బంగారం ఇస్తామని ఇవ్వకుండా చెవిలో పూలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వ డొల్లతనం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చిందని మంత్రి ప్రకటించారని.. ఇప్పుడేమో కేసీఆర్ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని అబద్దాలు చెప్పడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బ్జడెట్‌లో కోతల విధించారని.. ఇంతలా కోతల విధించిన బ్జడెట్‌ను ఇప్పుడే చూస్తున్నానని విమర్శించారు. బీసీల ఆత్మగౌరవ భూములను లాగే ప్రయత్నాలు చేస్తున్నారని.. బీసీల చెవిలో పువ్వులు పెట్టి మోసం చేశారని ఆరోపించారు. త్వరలోనే బీసీల ఆగ్రహం చూస్తారని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హెచ్చరించారు.

## జెండాగల్లి హనుమాన్ ఆలయంలో పంచాంగ పఠనం





భిక్కనూరు మార్చి 20 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో జెండాగల్లి హనుమాన్ ఆలయంవద్ద సాంప్రదాయ పండుగ ఉగాది శ్రీ పరభావ నామ సంవత్సరం పంచాంగ శ్రవణం పర్వదినాన్ని పురస్కరించుకొని, సాంప్రదాయాల్లో గొప్ప ప్రాముఖ్యతను కలిగిన పంచాంగ శ్రవణం వేదపురోహితుడు శ్రీ పెద్దేడ్ల శ్రీనివాస్ శర్మ, సచిన్ శర్మ ఆధ్వర్యంలో గురువారం పంచాంగ పఠనం చేశారు, తెలుగు సంవత్సరంలో వాతావరణ మార్పులు,పంటల పరిస్థితులు భవిష్యత్తు పలు అంశాలపై వివరించారు,
అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు, ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బల్యాల రేఖా సుదర్శన్,వార్డు సభ్యులు గొలిపర్తి సురేష్ గౌడ్, పడిపల్ల సిద్ధారెడ్డి,గజ్జె వేణు ముదిరాజ్, మాజీ సర్పంచ్ తునికి వేణు ముదిరాజ్, ఆలయ కమిటీ నిర్వాహకులు శ్రీరామ్ శేఖర్, పబ్బ సాయినాథ్, శ్రీరామ్ కృష్ణమూర్తి,పురం రాజమౌళి, పబ్బ నాగరాజు,చికోటి ప్రభాకర్, చల్ల వెంకటేశం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు.



## పదవతరగతి పరీక్ష కేంద్రాలకు మొబైల్ ఫోన్లు అనుమతిలేదు

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, మార్చ్ 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని పదో తరగతివిద్యార్థులు, విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు ,సిబ్బంది. మొబైల్ ఫోన్లు పరీక్షా కేంద్రాలకు తీసుకురావద్దు ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని కామారెడ్డి జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఇన్విజిలేటర్లు (డిఇలు)తో జూమ్ లింక్ ద్వారా సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా జూమ్ మీటింగ్ ద్వారా దిశా నిర్దేశం చేస్తూ పరీక్షా కేంద్రాలకు ఎవరూ మొబైల్ ఫోన్లు తీసుకురావద్దని, ఎవరికి అనుమతి లేదని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లు పరీక్షా కేంద్రాలకు తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా జరిగేలా చూసుకోవాలని ఆయన ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని, ఎటువంటి అక్రమాలకు అవకాశం లేకుండా పర్యవేక్షణను బలోపేతం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిఇలు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చండి

-నంగునూరు మండల బీజేపీ అధ్యక్షుడు చౌడుచెర్ల వెంకటరామిరెడ్డి ...

నంగునూరు, మార్చి 20(తెలంగాణ పత్రిక);

రైతులకు న్యాయం చేస్తానని దేవుళ్ళ మీద ప్రమాణం చేసి అధికారాన్ని చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల బీజేపీ అధ్యక్షుడు చౌడుచెర్ల వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రములో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నంగునూరు మండల బీజేపీ అధ్యక్షుడు చౌడుచెర్ల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 27 నెలలకు అధికారికంగా సిద్దిపేట నియోజకవర్గంలో అడుగుపెడుతున్నందుకు నంగునూరు బిజెపి మండల శాఖ తరపున స్వాగతిస్తున్నామని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గంలో రైతులకు రుణమాఫీ కాలేదు, రైతు భరోసా రాలేదు, వడగండ్ల పరిహారం అందలేదు, పంటల బీమా పక్కన పెట్టారు, ఫసల్ బీమా యోజన ఊసే లేదు, ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడంలేదు.... ఎందుకో ఈ రైతు ఉత్సవాలని ప్రశ్నించారు. రైతులకు న్యాయం చేస్తానని దేవుళ్ళ మీద ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..... రుణమాఫీ చేసింది కేవలం 20 వేల కోట్ల మాత్రమేనన్నారు. నూటికి నూరు శాతం రుణమాఫీ చేస్తాననీ ప్రకటించినా ....సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. రుణమాఫీ చేయకపోగా రైతులు తీవ్ర ఆర్థికంగా నష్టపోవడానికి కారణం అయ్యారన్నారు. రెండు లక్షలు రుణమాఫీ చేస్తానంటేనే రైతులు బ్యాంకులోకి వెళ్లి రుణం తెచ్చుకున్నారని గుర్తు చేశారు. కానీ ఇంతవరకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదన్నారు. ఆయిల్ ఫామ్ సాగుచేసిన ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం ఎకరాకు రూ. 4200 సబ్సిడీ అందజేస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రజలు బుద్ది చెప్పారన్నారు.



2029లో వచ్చేది డబుల్ ఇంజిన్ మోడీ సర్కార్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రజినీకర్ రెడ్డి, బూరుగు శ్రీనివాస్ గౌడ్, కోలా సతీష్ గౌడ్, వేముల రత్నాకార్ రెడ్డి, భూపాల్ రెడ్డి, గంధం పరమేశ్వర రెడ్డి, పంగ నరసింహారెడ్డి, శనిగరం నవీన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల ఉత్పత్తికి ఇంధన పోటు

-మొదటిపేజీ తరువాయి

దీంతో ప్రపంచ మార్కెట్‌లో యూరియా కొరత ఏర్పడే అవకాశం ఉందని వ్యవసాయ ఆధారిత దేశాల్లో ఆందోళన నెలకొంది.ఎరువుల ఎగుమతుల్లో ప్రపంచంలో నెం. 2గా ఉన్న చైనా వీటి ఎగుమతులపై ఆంక్షలకు సిద్ధమైంది. ఎగుమతుల్లో కోత పెట్టాలని చైనా ఆర్థిక ప్రణాళిక సంస్థ ఎన్‌డీఆర్‌సీ దేశీయ సంస్థలకు సూచించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో జెట్ ఫ్యూయెల్, డీజిల్, కిరోసిన్‌ల ఎగుమతులను తగ్గించాలని గత నెలలో ఎన్‌డీఆర్‌సీ సూచించింది. దేశీయ ఇంధన, ఆహార అవసరాల కోసం చైనా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తోందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. చైనా ఎరువులు ఆస్ట్రేలియా, వియత్నాం వంటి దేశాలతో పాటు భారత్‌కూ ఎగుమతి అవుతుంటాయి. కొన్ని దేశాలకు ఎగుమతులను నిలిపివేయాలని తమకు ఆదేశాలు అందాయని షాండాంగ్ ప్రావిన్స్‌లోని ఒక ఫర్టిలైజర్ సంస్థ అధికారి పేర్కొన్నారు. అయితే, ఈ ఆంక్షల విషయమై చైనా ఇంకా అధికారికంగా స్పందించలేదు. ఎగుమతులకు బ్రేకులు తప్పవని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. దేశీయ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు చైనా అన్ని చర్యలు తీసుకుంటుందని అంటున్నాయి. ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ డేటా ప్రకారం, ఎరువుల ఎగుమతుల్లో రష్యా నెం.1 కాగా రెండో స్థానంలో చైనా ఉంది. జెట్ ఫ్యూయెల్ ఎగుమతి చేసే దేశాల్లో చైనా ఆరవ స్థానంలో ఉంది. అంతర్జాతీయ వాణిజ్య కేంద్రం డేటా ప్రకారం.. జెట్ ఇంధనం, డీజిల్, కిరోసిన్‌ల విదేశీ రవాణాను నిలిపివేయాలని చైనా జాతీయ అభివృద్ధి, సంస్కరణల కమిషన్ అక్కడి పరిశ్రమ వర్గాలకు ఆదేశాలు జారీ చేసింది. మార్చి మధ్య నుంచే నైట్రోజన్, పొటాషియం ఎరువుల మిశ్రమాలపై నిబంధనలు విధించింది. ఇప్పటికే యూరియా ఎగుమతిని బ్యాన్ చేసిన బీజింగ్.. అమ్మోనియా సల్ఫేట్ ఎగుమతికి మాత్రం అనుమతినిచ్చింది. ఇంధన, ఆహార నిల్వలు పరిరక్షించుకోవడానికి, దేశీయ మార్కెట్‌ను కాపాడుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని చైనా ప్రభుత్వం అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. అయితే భారత్‌కు ఎరువుల ఎగుమతిని నిలిపివేయాలని చైనాలోని షాన్‌డాంగ్ ప్రావిన్స్‌లోని ఓ ఎరువుల తయారీ సంస్థకు ప్రభుత్వ ఆదేశాలు వచ్చినట్లు అక్కడి ఉద్యోగులు వెల్లడించారు. బీజింగ్ నుంచి ఆస్ట్రేలియా, వియత్నాం, భారత్ సహా పలు దేశాలు ప్రస్తుతం ఎరువులను దిగుమతి చేసుకుంటున్నాయి. చైనా నుంచి ఎగుమతులు నిలిచిపోవడం వల్ల ప్రపంచ మార్కెట్‌లో యూరియా ధరలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనివల్ల వ్యవసాయ ఆధారిత దేశాలపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. మరోవైపు యూరియా ఉత్పత్తికి అవసరమైన ద్రవరూప సహజ వాయువు ఎల్ఎన్‌జీ సరఫరా లేకపోవడంతో భారత్‌లోని పలు యూరియా కంపెనీలు ఎ÷-లాంట్లను మూసివేసే పరిస్థితులు నెలకొన్నట్లు ఇటీవల పలు సర్వేలు వెల్లడించాయి.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# సిరిసిల్లలో మహిళ మెడలో పుస్తెల తాడు లాక్కెళ్లిన దొంగల అరెస్ట్: నిందితుల రిమాండ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 20, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల పట్టణ పరిధిలో మహిళ మెడలో నుండి పుస్తెల తాడు లాక్కెళ్లిన ఇద్దరు దొంగలను పోలీసులు చాకచక్యంగా పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు.ఈ నెల 17వ తేదీ రాత్రి సమయంలో, సిరిసిల్ల సాయినగర్‌కు చెందిన మేర్గ లత తన ఇంటి గేటు బయటకు రాగా.. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు అడ్రస్ అడుగుతున్నట్లు నటిస్తూ ఆమె మెడలోని బంగారు పుస్తెల తాడును బలవంతంగా లాక్కొని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.సిసి కెమెరాల దృశ్యాలను పరిశీలించిన పోలీసులు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితులను జగిత్యాల జిల్లా కొడిమ్యాలకు చెందిన సయ్యద్ మౌలానా (22), మరియు కరీంనగర్ జిల్లా రామడుగు మండలానికి చెందిన మంగురు ప్రకాష్ యాదవ్ (19)గా గుర్తించారు. నిందితులు సిరిసిల్లకు వస్తున్నారన్న సమాచారంతో 'రడుగు చౌరస్తా' వద్ద నిఘా పెట్టి వారిని అదుపులోకి తీసుకున్నారు.

**స్వాధీనం చేసుకున్న వస్తువులు:**

నిందితుల వద్ద నుండి 4.4 గ్రాముల బరువు గల రెండు బంగారు పుస్తెలు, దొంగతనానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనం, మరియు రెండు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలందరూ బాధ్యతగా తమ ఇళ్ల వద్ద, కాలనీలలో



సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో లేదా పట్టణాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి గానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఎం దృష్టికి తీసుకెళ్తాను

-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి, మార్చి 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సిఐటియు నాయకులు ఆశా వర్కర్లకు హామీ ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారంకామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నివాసంలో షబ్బీర్ అలీ గని కలిసి ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆశా వర్కర్లను ఉద్దేశించి మాట్లాడుతూ "ఆశా వర్కర్లు ఆరోగ్య రంగానికి వెన్నెముకలాంటివారు. మీ సమస్యలకు మూల కారణం గత ప్రభుత్వం అప్పులు చేసి మా నెత్తి పైన పెట్టాయి అవి సవరించుకుంటూ ముందున్న సమస్యలు తీర్చుకుంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాం. గ్రామీణ స్థాయిలో ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడంలో మీ పాత్ర ఎంతో కీలకం. గర్భిణీ స్త్రీల సంరక్షణ నుంచి చిన్నారుల టీకాల వరకు, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండేలా మీరు నిరంతరం కృషి చేస్తున్నారు. ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి సమయంలో మీరు ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందించారు. మీ సేవలను ప్రభుత్వం ఎంతో గౌరవంగా గుర్తిస్తుంది. మీరు ప్రస్తావించిన సమస్యలు తక్కువ గౌరవ వేతనం, క్రమరహిత చెల్లింపులు, అధిక పనిభారం, ప్రోత్సాహకాలలో జాప్యం వంటి అంశాలు మీ రోజువారీ జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని మీరు నాకు విన్నవించారు . మీ సమస్యలపై నాకు పూర్తిగా అవగాహన ఉంది. మీరు చేసే పనికి తగిన ప్రతిఫలం అందేలా, ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది, మీ డిమాండ్లలో ముఖ్యంగా కనీస వేతనం పెంపు, స్థిరమైన వేతన వ్యవస్థ, పింఛన్, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాలను వెంటనే విడుదల చేయడం వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటాము. ఈ విషయాలను ఆరోగ్య శాఖ మంత్రితో త్వరలోనే చర్చించి, స్పష్టమైన నిర్ణయాలు తీసుకునేలా కృషి చేస్తాను. అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి, రాష్ట్ర స్థాయిలో పరిష్కారం దిశగా చర్యలు చేపడతాము. అవసరమైతే



అసెంబ్లీలో కూడా ఈ అంశాన్ని ప్రస్తావించి, చర్చించి మీకు న్యాయం జరిగేలా చేస్తాం. మీ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. మీ డిమాండ్లలో న్యాయమైన మరియు ఆమోదయోగ్యమైన అభిమానులను నెరవేర్చలా చూస్తాను . ఈ సందర్భంగా ఆశా వర్కర్లు షబ్బీర్ అలీ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐరేని సందీప్ కుమార్, కాంగ్రెస్ కౌన్సిలర్లు నాయకులు సిఐటియు గౌరవ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం అరుణ్, దశరథ్ సిఐటియు నాయకులు భారీ సంఖ్యలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# విద్యారంగానికి ప్రభుత్వం మొండి చెయ్యి

-ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి జబ్బర్ నాయక్

కామారెడ్డి, మార్చి 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మొండి చెయ్యి చూపిందని ఏఐఎండీఎస్ రాష్ట్ర కార్యదర్శి జబ్బర్ నాయక్ శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. 3,24,234 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించింది కేవలం 26,674 కోట్లే...! 2026-27 ఆర్థిక సంఘం కేటాయింపులలో విద్యారంగానికి బడ్జెట్ లో కేటాయించిన నిధులు 8.22% మాత్రమే. 2025-26 ఆర్థిక సంఘంలో 7.6% కేటాయించిగా ఈ సారి ఆ కేటాయింపులు 8.22% మాత్రమే ఈ రెండు బడ్జెట్లలో వ్యత్యాసం కేవలం 0.6% మాత్రమే. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామన్నా ప్రతిపాదనకు మళ్లీ వెన్నుపోటు పొడిచింది. ఈ బడ్జెట్ ను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు

# కామారెడ్డి జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించిన బిజెపి నాయకులు

కామారెడ్డి ,మార్చి 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ రోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న OBC మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ 6 గ్యారంటీల హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటికీ వాటిని అమలు చేయడం లేదని వెంటనే వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు అందరికీ ఇళ్లు ఇవ్వాలనీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు. అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. రైతు భరోసా డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలనీ అన్నారు. రైతులకు కావలసిన యూరియా తక్షణమే అందించాలనీ అన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో రైతులు ఇచ్చిన దరఖాస్తుల పరిష్కారం చేయాలనీ. బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్ మెంటు, స్కాలర్షిప్పులను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.

# పేదల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు

- రాష్ట్ర బడ్జెట్లో వైద్య, ఆరోగ్యశాఖకు కేవలం,13,679 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం.
- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 20.



పేదల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని, రాష్ట్ర బడ్జెట్ లోవైద్య, ఆరోగ్యశాఖకు కేవలం 13,679 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. బడ్జెట్ లో వైద్య, ఆరోగ్యశాఖకు నిధుల కేటాయింపు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకపక్క రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల వలన పేదలు తమ జీవనాన్ని కొనసాగించడమే కష్టం అవుతున్న ప్రస్తుత పరిస్థితులలో వారు అనారోగ్యాల పాలు అయితే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా పరిస్థితి తయారవుతుందన్నారు. ప్రైవేట్ వైద్యం పేదలకు అందని ద్రాక్షలా తయారై, ప్రభుత్వ ఆసుపత్రులే వారికి ఆసరగా నిలుస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి, పేదల ఆరోగ్యాలను కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో వైద్య ,ఆరోగ్యశాఖకు నిధుల కేటాయింపు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం

- 263 మందికి వైద్య పరీక్షలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 20, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పుచ్చపల్లి సుందరయ్య నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఉచిత ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ రజిత మాట్లాడుతూ.. ప్రజలకు ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను చేరువ చేయడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా మహిళల్లో వచ్చే రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్ మరియు గర్భాశయ క్యాన్సర్ల పట్ల అవగాహన కల్పించి, ముందస్తు పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు.ఈ శిబిరంలో నేత్ర, దంత, ఎముకల వ్యాధులు మరియు జనరల్ ఫిజీషియన్ విభాగాలకు చెందిన నిపుణులు మొత్తం 263 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాహితీ, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనిత మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి కల్పన

నర్సంపేట దుగ్గొండి మార్చి 20 తెలంగాణ పత్రిక



జిల్లా పంచాయతీ అధికారి కల్పన మేడం మల్లంపల్లి గ్రామాన్ని సందర్శించి పంచాయతీ రికార్డులను పరిశీలించారు... దీంతో పాటుగా రానున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలు తెలుసుకున్నారు... డిపిఓ తో పాటు మండల అభివృద్ధి అధికారిని లెక్కల అరుంధతి , మండల పంచాయతీ అధికారి మోడెం శ్రీధర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు....

# వార్డు సభ్యుల కు గౌరవ వేతనం ఇవ్వాలి

-తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ్న

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 20, తెలంగాణ పత్రిక



బోయినపల్లి మండలం తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలని తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభ్యులు వార్డు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నారని వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని గౌరవ వేతనం ఇవ్వాలని పేర్కొన్నారు. వార్డు సభ్యులకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన ఇన్సూరెన్స్ లు కల్పించాలని , ప్రమాద బీమా పథకం ప్రవేశపెట్టాలని తెలిపారు. వార్డు సభ్యుల అభివృద్ధికి ప్రత్యేక నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర నాయకులు బత్తిని అనిల్, మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ

-ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 20

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండలం అధ్యక్షులు కోడే రమేష్ ఆధ్వర్యంలో ప్రశిక్షణ తరగతులు నిర్వహించారు దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి విచ్చేసి కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి పార్టీ యొక్క విశిష్టత గురించి వివరించారు. ప్రశిక్షణ తరగతుల మండల ఇంచార్జ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారం సంతోష్ రెడ్డి బూతు నిర్మాణం కోసం వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ ప్రసాద్ రెడ్డి మండల సర్పంచులు ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దోమకొండతాసిల్దార్ కార్యాలయం నూతన భవనం మంజూరు కోసం వినతి

కామారెడ్డి ,మార్చ్ 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం పురాతనమై శిథిలావస్థకు చేరడంతో నూతన భవనం మంజూరుకు రెవెన్యూ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి భవనం మంజూరు చేయాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ని కోరినట్లు దోమకొండ సర్పంచ్ తెలిపారు. స్పందించిన షబ్బీర్ అలీ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి భవనం మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మధు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్


## నవోదయలో సత్తా చాటిన రాధిక స్కూల్ విద్యార్థి

**-పాఠశాల యాజమాన్యం నుంచి ఘన సత్కారం**




**తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 20.**

2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన నవోదయ ప్రవేశ పరీక్షల్లో రాధిక కాన్సెప్ట్ స్కూల్‌కు చెందిన గనగాని జస్వంత్ గౌడ్ 90 మార్కులు సాధించి నవోదయ పాఠశాలలో సీటును సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే కష్టపడి చదవాలని సూచించారు. పాఠశాలలో సిబిఎస్ఈ తరహాలో బోధన అందించడం వల్లే విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. పోటీ తత్వం పెంపొందించుకోవడం ద్వారా కాంపిటీటివ్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ విజయం సాధించడంలో తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ అండ్ డైరెక్టర్ సిహెచ్ జయసింహారెడ్డి, డైరెక్టర్ సంపత్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాజీమన్ వర్మ, ఇంచార్జ్ టీచర్ హిమబిందు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**కోదాడ, మార్చి 20(తెలంగాణ పత్రిక):**



మున్సిపల్ పరిధిలోని తమ్మరబండ్లపాలెం గ్రామానికి చెందిన యువకుడు షేక్ రహీం రోడ్డు ప్రమాదంలో మృతి నేను సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రంజాన్ పండుగ సందర్భంగా తన గాజుల వ్యాపారం నిమిత్తం ఖరీదుకై బుధవారం అందాజు మధ్యాహ్నం సమయంలో ఖమ్మం వెళుతుండగా ముదిగొండ సమీపంలో బైక్ ఢీకొట్టగా తీవ్ర గాయాలు అయ్యి స్పృహ కోల్పోయినాడు. ఘటనా స్థలంలో ఉన్న వ్యక్తులు అంబులెన్స్ కి ఫోన్ చేయగా ఖమ్మం ప్రభుత్వ హాస్పటల్ కు తరలించారు. అక్కడ డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్ తీసుకువెళ్లాలని తెలుపగా హైదరాబాదులో వైద్యం తీసుకుంటూ శుక్రవారం మృతి చెందారు. ఈ సందర్భంగా తన సొంత గ్రామములో విషాదఛాయలు అలుముకున్నాయి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా దుఃఖసాగరములు ఉన్నారు. మృతునికి కూతురు, కుమారుడు భార్య ఉన్నారు.

## డా. సింగం భాస్కర్‌కు ఘన సన్మానం



**జగిత్యాల, మార్చి 20, (తెలంగాణ పత్రిక ):**

అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం పొందిన జగిత్యాల పట్టణంలోని నేతాజీ కళాశాల అధినేత డా. సింగం భాస్కర్‌ను టీబీసీ జేఏసీ, టాస్కా మరియు పలు సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ పొందిన భాస్కర్‌ను టీబీసీ జేఏసీ, సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ సంఘాలు కలిసి సత్కరించాయి. ఈ సందర్భంగా టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ, గత 38 ఏళ్లుగా విద్యారంగంలో భాస్కర్ విశిష్ట సేవలు అందిస్తున్నారని తెలిపారు. నేతాజీ కళాశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీబీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కొండా లక్ష్మణ్, మహిళా సంఘం అధ్యక్షురాలు గంగము జలజ, సీనియర్ సిటిజెన్స్ నాయకులు గౌరిశెట్టి విశ్వనాథం, పి.సి. హన్మంత్ రెడ్డి, అశోక్ రావు, సింగం గంగాధర్, వెలముల ప్రకాశ్ రావు, పెన్షనర్స్ నేతలు వీరా రెడ్డి, గంగాధర్, ఉమ్మడి జిల్లా యువజన జేఏసీ అధ్యక్షుడు దొనూరి భూమాచారి తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలోకాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

**కామారెడ్డి, మార్చ్ 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాలో పార్టీ బలోపేతం చేసే దిశగా పని చేస్తామని డీసీసీ కమిటీలో నియామకమైన నాయకులు పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లాలో 84 మందితో డీసీసీ కమిటీ ప్రకటించిన విషయం తెలిసిందే. డీసీసీ ప్రధాన కార్యదర్శులుగా నిమ్మ విజయ్ కుమార్ రెడ్డి, జూలూరి సుధాకర్, డీసీసీ ఉపాధ్యక్షులుగా పంపరి లక్ష్మణ్, సబ్బని హరికృష్ణ నియామకమయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తమపై నమ్మకంతో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. డీసీసీ కమిటీలో అవకాశం కల్పించడంతో తమపై బాధ్యత మరింత పెరిగిందని, అందరినీ కలుపుకుని సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మామిండ్ల అంజయ్య, పంపరి శ్రీనివాస్, తాటి ప్రసాద్, జమీల్, సాయిబాబు తదితరులు



పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు
## మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణమ్మ అదేశనుసారం





**జోగులాంబగద్వాలజిల్లాప్రతినిధి (తెలంగాణపత్రిక)**

జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి సూచన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలు వాగ్దానాలు తీర్చాలని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ధర్నా కార్యక్రమం నిరవహించి ఏవో భూపాల్ రెడ్డి కి వినతి పత్రంఅందజేసిన బిజెపి నాయకులు.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ..రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు. ముఖ్యంగా యువతకుజాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకుగృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అలాగే వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అందించేఆసరా పెన్షన్లు అర్హులైన లబ్దిదారులకు అందడంలేదు. పేదలకు ప్రభుత్వం ప్రకటించినగృహ నిర్మాణ పథకంకింద అర్హులైన లబ్దిదారులకు వెంటనే ఇళ్లు మంజురు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని మనవి చేస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించినభూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాము. సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి మండల పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని మనవి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు రవి కుమార్ ,ఎని రెడ్డి, శ్యామ్ రావ్,రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు, గద్వాల పోటీ చేసిన అభ్యర్థి శివారెడ్డి,పట్టణ అధ్యక్షురాలు జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సమత మధు గౌడ్,రజక జయశ్రీ, కౌన్సిలర్లు శాలన్న, చంద్ర శేఖర్, మాజీ కౌన్సిలర్లు బండల పాండు,లక్ష్మి నారాయణ, మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, గోపాల్ కృష్ణ,నరసింహులు, భగత్ ,శ్రీనివాసులు, బిజెపి నాయకులు మళ్ళెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి, అనిల్, పాండు, పవన్, మోహన్ రెడ్డి, రజకనరసింహ, మోహన్, రామకృష్ణ, అమర్నాథ్, బిజెపి పట్టణ, మండల నాయకులు , బిజెవైఎం నాయకులు,కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు..

## పీడీఎస్ బియ్యం పట్టివేత

**పాపన్నపేట, ప్రతినిధి మార్చి 20:(తెలంగాణ పత్రిక)**



అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ (చౌకబియ్యం) బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం పాపన్నపేట శివారులో మెదక్ వైపు నుంచి బొడ్మట్ పల్లి వైపు వెళ్తున్న ఓ వ్యాన్ ను తనిఖీ చేయగా అందులో ఉన్న సుమారు 224 క్వింటాళ్ల పీడీఎస్ (చౌకబియ్యం) బియ్యం పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పౌరసరఫరాల శాఖ అధికారులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకొని పంచనామా నిర్వహించారు. వారి ఫిర్యాదు మేరకు బియ్యం తరలిస్తున్న అశోక్, డ్రైవర్ వెంకట్ రెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఎక్కడైనా పీడీఎస్ బియ్యం రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

## ఎంపీ ఈటల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిసి నాయకులు.



**హైదరాబాద్,మార్చి,20 (తెలంగాణ పత్రిక)**

శుక్రవారం హైదరాబాద్ శామీరూపేట్ లోని ఎంపీ ఈటల రాజేందర్ ఇంటి ఆవరణలో వేలాది మంది ప్రజల మధ్య రాజన్న.. రాజన్న అంటూ వేల గొంతులు శుక్రవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిసి కుల సంఘాల నాయకులు ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి శివాజీ, కేంద్ర ఓబిసి సాధన సమితి. రాష్ట్ర అధ్యక్షులు, బోయ గోపి, కేంద్ర నాయకులు వీరస్వామి, రాష్ట్ర నాయకులు పాండు, రాష్ట్ర నాయకులు నరసింహా, దంపతులు,రాష్ట్ర నాయకులు పరమేశ్వరి, రాష్ట్ర నాయకులు డాక్టర్,శ్రీనివాస్ తిపిరిశెట్టి. తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు ముస్లిం సమాజానికి రంజాన్ శుభాకాంక్షలు

**హైదరాబాద్, మార్చి 20:(తెలంగాణ పత్రిక)**

రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్-రమదాన్) పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దివ్య ఖురాన్ అవతరించిన పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు నియమనిష్ఠలతో ఉపవాస దీక్షలు చేసి పండుగను జరుపుకుంటున్నారని చెప్పారు. ప్రపంచంలోని ముస్లింలందరూ శ్రద్ధాసక్తులతో జరుపుకునే ఈ పండుగ వారికి అతి ముఖ్యమైనదనిఎంపీ రవిచంద్ర తన సందేశంలో ఎర్కొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముస్లింల భద్రత, సంక్షేమం, సముద్ధరణకు పలు పథకాలు, కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారన్నారు. కేసీఆర్ అన్ని ధర్మాలను సమదృష్టితో చూసే గొప్ప లౌకికవాది అని, ఆయన పదేళ్ల పాలనలో మత సామరస్యం వెల్లివిరిసి గంగా జమున సంస్కృతికి రాష్ట్రం నిలయంగా మారిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన మహమూద్ అలీని ఎమ్మెల్సీతో ఉప ముఖ్యమంత్రిని చేసి ప్రధానమైన హోం మంత్రిత్వ శాఖ కేటాయించారని గుర్తు చేశారు. మైనారిటీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గురుకుల పాఠశాలలను పెద్ద సంఖ్యలో ప్రారంభించి ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో విద్యనందించారని ఎంపీ వద్దిరాజు కొనియాడారు. అలాగే, బాల్యవివాహాలను నివారించడంలో భాగంగా అమ్మాయిలకోసం ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేశారని, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్షా 116 రూపాయల చొప్పున ఉచితంగా ఒదించారన్నారు. విదేశాలలో ఉన్నత కోర్సులు చదువాలని ఆసక్తి కనబర్చే యువతకు విమాన టిక్కెటుతో పాటు 20లక్షల చొప్పున ఉపకార వేతనాలు అందజేయడం జరిగిందని ఎంపీ రవిచంద్ర వివరించారు. అనాథలైన పిల్లల కోసం నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపాన "అనీస్ ఉల్ గుర్బా"ఆశ్రమాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అధునాతన కట్టించారని చెప్పారు. అధునాతన ఇమాంలు, మౌజన్లకు 5వేల రూపాయల చొప్పున వేతనం ఇచ్చి కేసీఆర్ గౌరవించారని తెలిపారు. అజ్మీర్ హజ్రత్ ఖ్వాజా గరీబ్ నవాజ్ దర్గాకు ప్రతి ఏటా కేసీఆర్ చాదర్ సమర్పించే వారన్నారు. రంజాన్ సందర్భంగా పేద వర్గాల వారికి చీరలు, దుస్తులతో కూడిన "తోఫా"ప్యాకెట్లు పంపిణీ చేసే వారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఈ పండుగ సందర్భంగా ప్రార్థనా స్థలాలను మరమ్మత్తులు చేయించి ఆధునీకరించేందుకు కేసీఆర్ నిధులు మంజూరు చేసేవారన్నారు. ఏళ్ళీ్ౖడియంతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా



ఇఫ్తార్ విందు లు ఘనంగా ఏర్పాటయ్యేవని ఎంపీ రవిచంద్రతెలిపారు. మహ్మద్ ప్రవక్త ప్రవచించిన ప్రేమ, శాంతి, సత్యం,సహనం, దయ, కరుణ బోధనలు ఆనాడు, ఈనాడు, ఏనాటికైనా ప్రపంచ మానవాళికి ఆచరణీయం, అనుసరనీయమని ఆయన వివరించారు. ఈద్-ఉల్-ఫితర్ పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ప్రశాంతంగా జరుపుకోవాల్సిందిగా ఎంపీ వద్దిరాజు తెలంగాణ ముస్లిం సమాజాన్ని కోరారు.